
ఆంధ్రజ్యోతి





ప్రకృతి పండుగకు వేళాయె

నేటి నుంచి ఇంద్రకీలాద్రిపై శాకంబరీ ఉత్సవాలు

» మూడు రోజుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు

ఇంద్రకీలాద్రి, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీలాద్రిపై శాకంబరీ ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. కనకదుర్గమ్మ మిగతా 6లో..



కూరగాయలతో తోరణాలు సిద్ధం చేస్తున్న దుర్గమ్మ సేవా సిబ్బంది (ఇన్‌సెట్‌లో) అమ్మవారి చిత్రపటానికి పూజలు చేసి ఉత్సవ ఏర్పాట్లకు శ్రీకారం చుడుతున్న ఈవో శీనానాయక్

అన్నదాతలపై ఆశల వాన



వరినారు పోస్తున్న రైతులు

జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షం

» 10 వరకు కురిసే అవకాశం: వాతావరణ శాఖ

» రైతుల మోముల్లో ఆనందం

మచిలీపట్నం, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పలు ప్రాంతాల్లో సోమవారం మోస్తరు వర్షం కురిసింది. వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై బలమైన గాలులతో కూడిన వర్షం పడింది. కాగా, ఈ నెల 10వ తేదీ వరకు కోస్తాతీరం వెంబడి ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ తెలిపింది.

నారుమడులకు ఊపిరి

వారం రోజులుగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పాటు వేడిగాలులు వీచాయి. దీంతో పైరు బతకడానికి కొంత సమయం పట్టింది. నారుమడులలో ఎదుగుదల లోపించింది. సోమవారం కురిసిన వర్షంతో పైరుకు కొంతమేర ఊపిరి పోసినట్లయింది.

అంచనాల అంచున..

జిల్లాలో జల్ జీవన్ మిషన్ పనులు పడకేశాయి. ఇంటింటికీ మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేసి గ్రామాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు పెద్దఎత్తున అంచనాలు రూపొందించినా నిరుపయోగంగానే మారింది. అంచనాలు రూపకల్పన దశలోనే ఆగిపోయాయి. దీంతో వర్షాకాలంలోనూ జిల్లావాసులకు తాగునీటి ఇక్కట్లు తప్పట్లేదు.

ముందుకు కదలని జల్ జీవన్ మిషన్ పనులు

జిల్లాలో రూ.1,726.59 కోట్లతో 2,313 పనులకు అంచనాలు

- సూరాయపాలెం వద్ద రూ.750 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రతిపాదన
- అన్నింటికీ అనుమతులు వచ్చినా ఎక్కడా ప్రారంభం కాని పనులు
- వర్షాకాలంలోనూ జిల్లావాసులకు తప్పని తాగునీటి ఇక్కట్లు



తరకటూరు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : జిల్లాలోని అన్ని ప్రాంతాల తాగునీటి అవసరాలకు ప్రకాశం బ్యారేజీ నుంచి సాగునీటి కాల్వల ద్వారా వచ్చే నీరే ప్రధాన ఆధారం. విజయవాడ నుంచి వచ్చే పంట కాల్వల్లో వ్యర్థాలు కలుస్తుండటంతో దిగువ ప్రాంతాలన్నీ కలుషిత నీటినే వినియోగించాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని మార్చేందుకు ఇబ్రహీంపట్నం-విజయవాడ మధ్య ఉన్న సూరాయపాలెం వద్ద వాటర్ గ్రిడ్‌ను ఏర్పాటు చేసి అక్కడి నుంచి కలుషితం కాని నీటిని నేరుగా జిల్లాలోని గ్రామాలకు సరఫరా చేసేందుకు రూ.750 కోట్లతో అంచనాలు రూపొందించారు. ఈ ప్రాజెక్టు అమలుపై సర్వే జరుగుతోంది. మీటరు విస్తీర్ణంలో ఉండే పైప్‌లైన్ ద్వారా నీటిని పంపింగ్ చేసి జిల్లాలోని అన్ని గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసేలా ఈ గ్రిడ్‌ను రూపొందించారు. ఈ గ్రిడ్ నిర్మిస్తే కాల్వల ద్వారా వచ్చే నీటితో సంబంధం లేకుండా నేరుగా గ్రామాలకు తాగునీరు విడుదల చేస్తారు.

రూ.1,726.59 కోట్లతో అంచనాలు

జల్ జీవన్ మిషన్ ద్వారా జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో ఇంటింటికీ కుళాయి పథకంలో భాగంగా రూ.702.70 కోట్లతో 1,635 పనులు చేయాలని నిర్ణయించారు. 2022, ఫిబ్రవరిలో హౌసింగ్ కాలనీల్లో మరో రూ.273.87 కోట్లతో 677 పనులు చేసేందుకు అంచనాలు రూపొందించి అనుమతులిచ్చారు. 2025, ఫిబ్రవరిలో జిల్లా వ్యాప్తంగా తాగునీటి వ్యవస్థను మెరుగుపరిచేందుకు వాటర్ గ్రిడ్ నిర్మాణానికి రూ.750 కోట్లతో అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 2,313 పనులకు రూ.1,726.59 కోట్లతో జల జీవన్ మిషన్ ద్వారా అనుమతులు వచ్చాయి. ఈ పనులు ఎప్పటికి ప్రారంభిస్తారు, ఎప్పటికి పూర్తిచేస్తారనే అంశంపై సందిగ్ధం నెలకొంది. వాటర్ గ్రిడ్ నిర్మాణం మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు చెబుతున్నారు.

నీటి వనరుల సామర్థ్యం పెంచితేనే..

ఇప్పటి వరకు గ్రామాల్లో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకులు, కుండీల ద్వారా వీధి కుళాయిలకు తాగునీరు సరఫరా జరుగుతోంది. పైపులైన్ల ద్వారా వీధి కుళాయిలకే సరిపోయేలా అప్పట్లో రూపకల్పన చేశారు. ఈ పద్ధతిని పక్కనపెట్టి పంచాయతీలో ఉన్న ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీటిని అందించాలనేది జల్ జీవన్ మిషన్ ప్రధాన ఉద్దేశం. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వాలంటే పూర్తిస్థాయిలో పైపులైన్లను మార్చాలి. తాగునీటి చెరువుల సామర్థ్యాన్ని మిగతా 6లో..

ఎందుకిట్లు?

ఆర్‌డబ్ల్యూఎస్ క్వాలిటీ కంట్రోల్ విభాగంలో టూల్ కిట్లు మాయం

» రూ.కోటి విలువచేసే పరికరాలు ఏడాది కిందటే అదృశ్యం

» బయటకు తరలించి భారీగా సొమ్ముచేసుకున్న ఇంటిదొంగలు

» బయటకు పొక్కనీయకుండా ఇన్నాళ్లూ జాగ్రత్తలు

» కిట్లు లేకుండానే క్వాలిటీ కంట్రోల్ పనులు

» నలుగురు డీఈఈలు మారినా గప్‌చుప్



విజయవాడలోని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ కార్యాలయం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) ఉమ్మడి కృష్ణా జిల్లా క్వాలిటీ కంట్రోల్ విభాగంలోని టూల్స్ స్టోర్‌రూమ్‌లో రూ.కోటి విలువ చేసే పరీక్ష పరికరాలు (టెస్టింగ్ టూల్స్) మాయమయ్యాయి. టూల్స్ రూమ్‌ను పర్యవేక్షించాల్సిన సిబ్బందే వీటిని మాయం చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. ఏడాదిలో ఈ విభాగానికి డీఈఈలు మారినా బయటకు రాకుండా తొక్కిపెట్టారు. ఈ సంవత్సరంలో ఎలాంటి టూల్స్ లేకుండానే క్వాలిటీ కంట్రోల్ పూర్తి చేస్తున్నారు. టూల్స్ లేకుండా క్వాలిటీ కంట్రోల్ ఎలా చేశారో, పనులను ఎలా నిర్ధారించారో కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. దీనిని బట్టి బిల్లుల చెల్లింపులో భారీ ఎత్తున అవినీతి వ్యవహారాలు జరిగి ఉండొచ్చన్న అనుమానాలు వస్తున్నాయి.

డీఈఈల మధ్య వార్

టూల్ కిట్స్ మాయమైన ఘటన బయటకు రానీయకుండా జాగ్రత్త పడిన డీఈఈలు అంతర్గతంగా మాత్రం ఈ విషయంపై పెద్ద ఎత్తున గొడవలు పడుతున్నట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారం బయటపడితే ఎవరి మెడకు చుట్టుకుంటుందోనని ఐదుగురు డీఈఈలు అంతర్గతంగా ఆందోళన చెందుతున్నారు.

» ఇంటిదొంగల పనేనా?

బందరు రోడ్డు వెంబడి అంబేడ్కర్ స్మృతివనం ప్రాజెక్టు అభిముఖంగా ఉమ్మడి జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కార్యాలయం ఉంది. ఎన్టీఆర్, కృష్ణాజిల్లాలకు కలిపి ఇక్కడే క్వాలిటీ కంట్రోల్ విభాగం ఉంది. ఆర్‌డబ్ల్యూఎస్ విభాగానికి సంబంధించిన పనులను పరిశీలించి, వాటిని ధృవీకరిస్తారు. ఇక్కడ ప్రత్యేకంగా ఒక డీఈఈ అధికారి ఉంటారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎక్కడ పనులు మిగతా 6లో..

డబ్బంతా దుబాయిలోనే..



మూడు కొత్త కంపెనీల ప్రారంభం

» మూడు బ్యాంకు ఖాతాలు కూడా..

» ఖాతాల్లో నిల్వలపై తెలియని సమాచారం

» పన్ను నుంచి తప్పించుకునేందుకు పేర్ల మార్పు

» స్టాక్ మార్కెట్ బ్రోకర్లతోనూ సంబంధాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : వందలాది మంది నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసిన అద్విక ట్రేడింగ్ ప్రైవేట్ కంపెనీ ఎండీ తాడేపల్లి శ్రీవెంకట ఆదిత్య దుబాయిలో కొత్త కంపెనీలు ప్రారంభించాడా? అక్కడి బ్యాంకుల్లో వేర్వేరుగా మూడు ఖాతాలను తెరిచాడా? అంటే దర్యాప్తు బృందాల నుంచి అవుననే సమాధానం వస్తోంది. ఏజెంట్లకు, ఖాతాదారులకు పేఅవుట్లు ఆపేసి దుబాయిలో కంపెనీలను ప్రారంభించాడు. ఆదిత్య అరెస్టు కావడానికి నాలుగు నెలల ముందు కంపెనీలోని డైరెక్టర్లతో కలిసి దుబాయి వెళ్లాడు. అక్కడ మూడు కొత్త కంపెనీలను ప్రారంభించాడు. దీంతోపాటు అక్కడి బ్యాంకుల్లో మూడు ఖాతాలను తెరిచాడు. ఈ మూడింటిలో ఎంత మొత్తంలో నిధులు ఉన్నాయన్న మిగతా 6లో..



బంగారం మాయం వెనుక..

పోలీసులు విచారణ చేస్తుండగానే, ఆదిత్య భార్య సుజాత ఓ బ్యాంక్‌లో తాకట్టులో ఉన్న రూ.16 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలను రహస్యంగా విడిపించింది. తర్వాత ఆ బంగారాన్ని మాయం చేసింది. దీని ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. సుజాత ఆ బంగారాన్ని ఓ వ్యక్తికి ఇచ్చినట్టు గుర్తించారు. అతనికి, బంగారానికి, ఆదిత్యకు ఉన్న సంబంధం ఏమిటన్న దానిపై పోలీసులు కూపీ లాగుతున్నారు. సుజాతకు ఈక్విటీ బ్యాంకులో ఓ లాకర్ ఉంది. దాన్ని తెరవాల్సి ఉందని పోలీసులు ఆ బ్యాంక్‌కు లేఖ రాశారు.

పచ్చగా కళకళలాడే ప్రభుత్వానికి చెందిన పంట భూములు ఒక్కసారిగా చేపల చెరువులుగా మారిపోయాయి. శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థాన దత్తత ఆలయమైన గూడవల్లి గ్రామంలోని కోదండ రామాలయానికి చెందిన 8 ఎకరాల సాగు భూములను లీజుదారులు చేపల చెరువులుగా మార్చేశారు. అడ్డుకోవాల్సిన అధికారులు అండగా నిలిచి వంత పాడారు. పవిత్రమైన ఆలయ భూములపై అన్యుల ఇష్టానుసార మార్పులపై అధికారులకు ఫిర్యాదులు అందగా, ఆ అవినీతి చేపను పట్టుకునే పనిలో అధికారులు పడ్డారు.



నందివాడ మండలం ఇలపర్రు గ్రామంలో చేపల చెరువులుగా మారిన వ్యవసాయ భూములు ఇవే..

సాగు భూములు.. చెరువులుగా..

గూడవల్లి కోదండ రామాలయ సాగు భూముల్లో మార్పులు

» నందివాడలోని 8 ఎకరాల వ్యవసాయ భూములు చేపల చెరువులుగా..

» వ్యవసాయానికి లీజుకు తీసుకుని ఇష్టానుసారంగా..

» వేలాది క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాలు.. విక్రయాలు

» దేవదాయ శాఖ కిందిస్థాయి అధికారుల సహకారంతోనే..

» చెరువుల తవ్వకాలపై దేవదాయ కమిషనర్‌కు ఫిర్యాదులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ/నందివాడ/వన్‌టౌన్) : గూడవల్లి గ్రామంలోని కోదండ రామాలయానికి మొత్తం 24 ఎకరాల భూమి ఉంది. 16వ నెంబర్ జాతీయ రహదారి వెంబడి 7, బుడమేరు కట్ట వెంబడి 8 ఎకరాలు ఉన్నాయి. అలాగే, నందివాడ మండలం ఇలపర్రు గ్రామంలో మరో 8 ఎకరాలు ఉన్నాయి. గూడవల్లిలో లోపల వైపు మిగిలిన భూములున్నాయి. వీటిలో నందివాడ మండలం ఇలపర్రు గ్రామంలోని 8 ఎకరాల వ్యవసాయ భూమి చేపల చెరువులుగా మారిపోయింది. ఈ భూములను రెండు చెరువులుగా తవ్వించారు. వ్యవసాయం సాగు కోసమని లీజుకు తీసుకుని చేపల చెరువులుగా మార్చేశారు. చేపల చెరువుల తవ్వకం పేరుతో లీజుకు తీసుకున్న భూమిలోని వేలాది క్యూబిక్ మీటర్ల మట్టిని కూడా అమ్మేసుకున్నారు. దేవదాయ శాఖ అనుమతులు లేకుండా, వారికి పైసా చెల్లించకుండా వ్యవసాయ సాగు లీజు పేరుతో అక్రమంగా వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. ఆ తర్వాత ఏటా చేపల చెరువులుగానే వీటిని లీజుకు ఇస్తున్నారు. దేవదాయ శాఖలోని కిందిస్థాయి అధికారులు.. లీజుదారులతో చేతులు కలిపి ఈ అక్రమానికి పాల్పడినట్టు తెలిసింది. దీంతో ఈ భూములు రెవెన్యూ రికార్డుల్లో వ్యవసాయ భూములుగా ఉంటే, దేవదాయ శాఖ మిగతా 6లో..

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

జైల్లో స్నేహం.. నాలుగు జిల్లాల్లో దొంగతనాలు



» పామర్రు చోరీ కేసులో చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

» రూ.8 లక్షల బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం 8

» వివరాలు వెల్లడించిన డీఎస్పీ ధీరజ్ వినీల్

» కేసును ఛేదించిన సిబ్బందికి రివార్డులు

గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



» 10న డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆరో స్నాతకోత్సవం

» హాజరుకానున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

» ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఏర్పాట్లు 6



రప్పా రప్పా అంటూ రోడ్లపై తిరిగితే చూస్తూ ఊరుకోవాలా

» కోర్టు వాయిదాలకు రాకుండా తిరుగుతున్నారా?

» చిత్తశుద్ధి ఉంటే తప్పులేదని నిరూపించుకోండి

» వైసీపీ అధినేత జగన్‌పై మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్ 6



ముఖం చాటేస్తున్నారు!

» వేదాద్రి ఎత్తిపోతలపై అధికారుల తీరు

» నిస్సహాయ స్థితిలో అన్నదాతలు

» నీరిచ్చి ఆదుకోవాలని వేడుకోలు



రావూరి పురస్కారాలు అందుకున్న వివిధ రంగాల్లోని ప్రముఖులు

రావూరి భరద్వాజ్ నేటి యువ సాహిత్య వేత్తలకు ఆదర్శం

» భరద్వాజ్ పురస్కారాల సభలో వక్తలు

గవర్నర్‌పేట, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : అసమాన ప్రతిభా పాటవాలతో విశేషమైన సామాజిక అంశాలను తన రచనల్లో ప్రస్తావించిన రావూరి భరద్వాజ్ నేటి యువ సాహిత్యవేత్తలకు ఆదర్శం కావాలని బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి రాము సత్యనారాయణ అన్నారు. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ రావూరి భరద్వాజ 98వ జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంజీ రోడ్డులోని రామ్మోహన్ గ్రంథాలయం అటల్ బీహారి వాజ్‌పేయి విజ్ఞాన కేంద్రంలో రావూరి భరద్వాజ ద్వితీయ రాష్ట్ర స్థాయి పురస్కార ప్రదానం కార్యక్రమం జరిగింది. నవలా రచయిత మంత్రిప్రగడ మార్కండేయులు, గానుగుల యుగంధర్ ఆచార్య, కెవిఎల్ఎన్ శర్మ, జెవీ కుమార్ చేవూరి, ఎన్వీ రఘువీర్ ప్రతాప్, కుందుర్తి నాగబ్రహ్మాచార్యులు, బుక్కపట్నం రమాదేవి, దివ్వెల వెంకట నరసయ్యలను పురస్కారాలకు ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. అనంతరం సభలో రాము సత్యనారాయణ మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల నుంచి ముగ్గురికి జ్ఞానపీఠ అవార్డు లభించిందన్నారు. రావూరి పేరిట స్మారక పురస్కారాలు అందజేస్తున్న సంఘ సభ్యులను అభినందించారు. ప్రధాన పురస్కార గ్రహీత మంత్రిప్రగడ మార్కండేయులును ఘనంగా సత్కరించి, నగదు బహుమతి, జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో బత్తుల అప్పారావు, భవిరి శంకర్‌నాథ్, భవిరి రవి, కంచనపల్లి గురు బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న జిల్లా కార్మికసంఘాల నేతలు

కార్మిక సంఘాల ప్రదర్శన, సభ రేపు

సత్యనారాయణపురం, జూలై 7(ఆంధ్రజ్యోతి) : కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా ఈ నెల 9న బుధవారం భారీ ప్రదర్శన, సభ నిర్వహించనున్నట్టు కార్మికసంఘాల నేతలు తెలిపారు. బీఆర్టీఎస్ రోడ్డు లోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం జిల్లా కార్మిక సంఘాల నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏ రాష్ట్రంలో అమలుకాని 10గంటల పని విధానం అమలుకు కూటమి ప్రభుత్వం ముందుకు రావడాన్ని తప్పుబట్టారు. మహిళలు రాత్రి పని చేయడం, పని గంటలు పెంచడంపై రాష్ట్రప్రభుత్వం జీవో జారీ చేయడాన్ని కార్మికసంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. దేశవ్యాప్తంగా జులై 9 సమ్మెలో భాగంగా నగరంలో కార్మికులు, రైతుల భారీ ప్రదర్శన అనంతరం సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. సమావేశంలో ఏఐటీయూసీ నగరప్రధానకార్యదర్శి మూలీ సాంబశివరావు, నగర అధ్యక్షులు ఆంజనేయులు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కె.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



స్వర్ణభారత్‌ట్రస్ట్‌లో ఏర్పాట్లపై అధికారులకు సూచిస్తున్న కలెక్టర్ బాలాజీ, పక్కన ఎస్పీ గంగాధరరావు, జేసీ గీతాంజలి

గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

» కృష్ణా కలెక్టర్ బాలాజీ

ఉంగుటూరు, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : కృష్ణాజిల్లాలో ఈనెల 10న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పర్యటన సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఆత్కూరు స్వర్ణభారత్‌ట్రస్ట్‌లో గురువారం జరగనున్న డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం(వెంకటరామన్నగూడెం, పశ్చిమగోదావరిజిల్లా)ఆరో స్నాతకోత్సవంలో కులపతి, రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొంటున్న దృష్ట్యా సోమవారం కలెక్టర్ బాలాజీ, ఎస్పీ ఆర్.గంగాధరరావు, జేసీ గీతాంజలి శర్మతో కలిసి ట్రస్ట్‌లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. చేపట్టాల్సిన చర్యలపై వర్సిటీ, ట్రస్ట్ ప్రతినిధులు, అధికారులతో సమీక్షించారు. ఏర్పాట్లు, అలంకరణ ఈనెల 9 ఉదయానికి పూర్తిచేయాలన్నారు. కలెక్టర్, ఎస్పీల వెంట ఉద్యాన విశ్వవిద్యాలయం డీన్ ప్రసన్నకుమార్, గుడివాడ ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, మెప్మా పీడీ సాయిబాబు, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్‌బాబు, డీపీవో జె.అరుణ, ఉద్యాన అధికారి జె.జ్యోతి, డీఎంహెచ్‌వో శర్మిష్ఠ, ఏపీసీపీడీసీఎల్ ఎస్ఈ సత్యానందం, జిల్లా ఆహారభద్రత అధికారి గోపాలకృష్ణ, డీఎస్పీ చలసాని శ్రీనివాసరావు, ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరదేశి తదితరులు పాల్గొన్నారు.

10న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం

మచిలీపట్నం : విద్యావ్యవస్థలో మార్పులు, గణనీయమైన ఫలితాలు సాధించేందుకు ఈనెల 10న జిల్లాలోని అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మెగా సమావేశం నిర్వహించాలని కృష్ణా కలెక్టర్ బాలాజీ అన్నారు. కలెక్టర్ చాంబర్ నుంచి జేసీ గీతాంజలిశర్మతో కలిసి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులతో సోమవారం ఆయన జూమ్ మీటింగ్ నిర్వహించారు. సమావేశానికి తల్లికి వందనం లబ్ధిదారులు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీఈవో పీవీజే రామారావు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధి పత్రాలను అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే యార్లగడ్డ

సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

ప్రసాదంపాడు, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని పేద రోగులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో గన్నవరం నియోజకవర్గంలోని 33 మంది రోగులకు రూ.23.92 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రోగుల కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గొట్టిపాటి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయనిధికి పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. రైతుల సాగు నీటి ఇబ్బందులు తొలగించేందుకు సొంత నిధులతో మోటార్లు అందించిన యార్లగడ్డను మంత్రి అభినందించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, గొడ్డళ్ల చిన్న రామారావు తదితరులు పాల్గొన్నారు.

కరేడు జోలికొస్తే కూలడం ఖాయం!

» అమరావతి రైతులతో పెట్టుకున్న వైసీపీ గతే కూటమి ప్రభుత్వానికీ పడుతుంది

» కరేడు గ్రామ రైతులకు అండగా ఐలూ న్యాయవాదులు

» ప్రజల పక్షాన న్యాయపోరాటానికి సిద్ధం

» ఐలూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్



కరేడు గ్రామ రైతులతో మాట్లాడుతున్న సుంకర రాజేంద్రప్రసాద్ తదితరులు

విజయవాడ లీగల్, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు జిల్లా కందుకూరు మండలం కరేడు గ్రామంలో రైతుల భూమికింద వున్న ఖనిజ సంపద దోచుకొనేందుకే ప్రభుత్వం వేలాది ఎకరాలు కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు సిద్ధంగా వున్నట్టు అనుమానంగా వుందని ఐలూ న్యాయవాదులు మండిపడుతున్నారు. ఆదివారం విజయవాడ, గుంటూరు, నెల్లూరుకు చెందిన దాదాపు 25 మంది ఐలూ న్యాయవాదుల బృందం కరేడు గ్రామ రైతులతో మాట్లాడింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, చావనైనా చస్తాం కానీ.. భూముల్ని ప్రభుత్వానికి అప్పగించేది లేదని తేల్చిచెప్పారు. ఈ ప్రాంతంలో మూడు పంటలు అందించే భూములున్నాయని, నెల్లూరు జిల్లాలో బంజరు, బీడు భూములు వేలాది ఎకరాలు వుండగా కరేడు గ్రామంలోని భూములే కావాలనడం వెనుక అంతర్యం ఏమిటన్నారు. తమ భూముల్లో ఖనిజ సంపద నిక్షిప్తమై వుందని, దానిని కొల్లగొట్టేందుకే ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు సిద్ధమైందనే అనుమానాలు తలెత్తుతున్నాయని రైతులు న్యాయవాదులకు వివరించారు. ప్రభుత్వం ఇండోసోల్ సోలార్ కంపెనీకి భూముల్ని కట్టబెట్టేందుకు ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసిందని రైతులు పేర్కొన్నారు. కరేడు గ్రామానికి ఒక పక్క సముద్రం, మరో పక్క పచ్చని పంటపొలాలున్నాయని, ఆకుకూరలు, కాయగూరలు, పండ్లతోటలు, పసుపు పుష్కలంగా పండుతాయని, ఈ ప్రాంతంలోని ఉలవపాడు మామిడికాయకు అంతర్జాతీయ గుర్తింపు వుందని, నర్సరీలలో మొక్కలను అభివృద్ధి చేసి దేశవ్యాప్తంగా రవాణా చేస్తున్నట్టు రైతులు పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఇండోసోల్ కంపెనీకి భూమిని కేటాయించగా నాడు ప్రతిపక్షంలో వున్న ప్రస్తుత పాలకపక్షం అది జగన్ బినామీ సంస్థ అని, సూట్‌కేసు కంపెనీ అని, తాము అధికారంలోకి వస్తే దానిని రద్దు చేస్తామని ప్రకటించిందని రైతులు గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం కంటే ఎక్కువ భూమిని కేటాయించి ప్రాంతాన్ని మార్చి కరేడు గ్రామ భూములను ఇండోసోల్ కంపెనీకి దారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఈ ప్రతిపాదన విరమించేంత వరకు తమ పోరాటం ఆగదని, రైతులు పేర్కొనగా.. వారికి మద్దతుగా న్యాయసహాయం అందించేందుకు తాము సిద్ధంగా వున్నట్టు ఐలూ న్యాయవాదులు తెలిపారు. రైతులను హింసించిన ప్రభుత్వం బాగున్నట్టు చరిత్రలో లేదని, గత ప్రభుత్వానికి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి కూడా పడుతుందని వారు మండిపడుతున్నారు. ఐలూ అనేక సామాజిక సమస్యలపై ప్రజల పక్షాన పోరాటాలు చేస్తుందన్నారు.

కరేడు గ్రామంలోని దాదాపు 8,348 ఎకరాలు ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టుకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది.. ఇదే జరిగితే అమరావతి రైతులతో పెట్టుకొన్న వైసీపీకి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి కూడా

మూడు పంటలు వచ్చే భూములే కావాలా!



పడుతుంది. ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో బంజరు, బీడు భూములనేకం వుండగా ఏడాదికి మూడు పంటలు పండే కరేడు భూములను ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీకి కట్టబెట్టడం వెనుక ఖనిజ సంపద దోచుకొనేందుకే అన్న అనుమానం కలుగుతోంది. ప్రజల పక్షాన ఐలూ న్యాయవాదులు న్యాయపోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.

- సుంకర రాజేంద్రప్రసాద్, ఐలూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్

రైతుల భూములే కావాల్సివచ్చాయా



- సంపర దుర్గా శ్రీనివాసరావు

ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ప్రభుత్వానికి చెందిన వేలాది బంజరు, బీడు భూములను వదిలేసి ఏడాదికి మూడు పంటలు అందించే కరేడు భూములే ప్రభుత్వానికి కావాల్సి వచ్చాయా? దీనిలో ఏదో కుట్ర దాగివుంది.

కరేడు రైతులకు న్యాయ సహాయానికి సిద్ధం



- బొమ్మసాని రవి

కరేడు రైతులకు ఉచితంగా న్యాయ సేవలు అందించేందుకు ఐలూ న్యాయవాదులు సిద్ధంగా వున్నారు. గతంలో వాకపల్లి మహిళల కేసుల్లోనూ, రాష్ట్రంలో ప్రాజెక్టుల కాలుష్యంపై ఐలూ న్యాయవాదులు ప్రజల పక్షాన పోరాటాలు చేశారు.


రైతుల భూములు లాక్కోవాలని చూడటం దుర్మార్గం



- ఆలూరి సుధాకరరావు

ఏడాదికి మూడు పంటలు పండే కరేడు భూములను ప్రభుత్వం లాక్కోవాలని చూడటం దుర్మార్గం. రైతుల జోలికొచ్చిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించిన దాఖలాలు లేవు.

ప్రజా సమస్యలపై పోరాటాలే ఐలూ లక్ష్యం



- సీవీ సుబ్రమణ్యేశ్వరరావు

ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలూ)న్యాయవాదులకు కొత్తేమీ కాదు. గతంలో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో మానవ హక్కుల ఉల్లంఘనలపై ఐలూ ప్రజల పక్షాల పోరాటాలు చేయడమే కాకుండా వారికి ఉచితంగా న్యాయ సహాయం కూడా అందించింది. ఇప్పుడు కరేడు రైతుల పక్షాల నిలబడి పోరాటం చేయడంలో వెనుకాడబోదు.



వేదాద్రి ఎత్తిపోతల పథకం వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు

ముఖం చాటేస్తున్నారు!

» వేదాద్రి ఎత్తిపోతలపై అధికారుల తీరు

» నిస్సహాయ స్థితిలో అన్నదాతలు

» నీరిచ్చి ఆదుకోవాలని వేడుకోలు

'సారీ మాకు ఇబ్బందులు ఉన్నాయి.. మేమేమి చేయలేం..' అంటూ ఎన్ఎస్పీ, ఐడీసీ అధికారులు ముఖం చాటేస్తున్నారు. వేదాద్రి ఎత్తిపోతల పథకం వైపు చూసేందుకు కూడా సాహసించడం లేదు. అయితే ఆయకట్టు రైతులది మాత్రం జీవన్మరణ సమస్యగా ఉంది.

(నందిగామ, ఆంధ్రజ్యోతి): నందిగామ, చందర్లపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీల పరిధిలోని ఆయకట్టుకు సాగర్ నుంచి 532 కూసెక్కుల నీరు అందాల్సి ఉంది. వీటిలో నందిగామ డీసీ పరిధిలోని కంచల మేజర్‌కు 110 కూసెక్కులు, చందర్లపాడు డీసీ పరిధిలోని ఏటూరు మేజర్‌కు 432 క్యూసెక్కుల నీరు అందాల్సి ఉంది. రెండు దశాబ్దాలుగా కేవలం రికార్డులకే పరిమితమౌతున్నా.. రాష్ట్ర విభజన అనంతరం పరిస్థితి మరీ దిగజారింది. తెలంగాణా భూభాగంలోని చెర్వుమాధవరం ట్యాంక్ నుంచి ఇక్కడకు నీరు రావల్సి ఉంది. తెలంగాణా అధికారులు అందుకు సహకరించడం లేదు. దీనిని ప్రశ్నించేవారు లేక పోవడంతో ఆ నీటిని పూర్తిగా మరచిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ఎత్తిపోతల పథకాలే ఆయకట్టును ఆదుకుంటున్నాయి. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని బండిపాలెం తదితర గ్రామాలతో పాటు పూర్తి కంచల, ఏటూరు మేజర్‌లకు 250 క్యూసెక్కుల నీటిని అందిస్తూ వేదాద్రి పథకం కల్పతరువులా మారింది. వేదాద్రి నీటితో పాటు గుడిమెట్ల తదితర ఎత్తిపోతల పథకాలు ఏటూరు మేజర్‌లోని దాదాపు తొమ్మిది వేల ఎకరాల ఆయకట్టుకు అండగా ఉన్నాయి. ఈదశలో వేదాద్రి పథకం మరమ్మతులకు గురికావడంతో కంచల మేజర్ ఆయకట్టు పరిస్థితి దీనంగా తయారైంది. వేదాద్రి ఆయకట్టులో అన్నదాతలు సాగు చేయాలా వద్దా అన్న మీమాంశలో ఉన్నారు. మరో వైపు నీటి సంఘాల ప్రతినిధులు పాలకవర్గాలుగా ఉన్నా ప్రయోజనమేంటని పెదవి విరుస్తున్నారు. వేదాద్రి పనులు పూర్తయితే తప్ప 17 వేల ఎకరాలకు మరో అవకాశం కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నీటికోసం అన్నదాతల పడిగాపులు

పాలకులు, అధికారుల సహకార లేమితో ఇబ్బంది పడుతున్న అన్నదాతలు పథకం వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఒక్క మోటారైనా పని చేస్తుందేమో చూసి వెళ్లండంటూ ఎన్ఎస్పీ, ఐడీపీ అధికారులను ప్రాధేయపడుతున్నారు. అయితే తమను ఇబ్బంది పెట్టవద్దని వారు సమాధానం ఇచ్చినట్టు సమాచారం. ఇంతవరకూ పథకం వైపు కన్నెత్తి చూడటం లేదు. రైతులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు సొంత నిధులతో పథకం పనులు చేస్తున్నారు. జనరేటర్లు ఏర్పాటు చేసుకొని మోటార్లను పరిక్షించే ప్రయత్నం చేస్తున్నారు. రైతులకు అధికారులు పెద్దమనస్సుతో సాయం అందించి సాగును ప్రోత్సహించాల్సి ఉంది.

నిషేధిత భూములు కొనద్దు

మచిలీపట్నం టౌన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం మాచవరంలోని 282-2, అలాగే బ్రహ్మపురం వీధిలో ఆర్.ఎస్. నెంబర్ 391, 392, 393, 396, 379-1, భాస్కరపురంలోని ఎస్ఎఫ్ 26,27,168,169,140 సర్వే నెంబర్‌లో నిషేధిత భూములున్నాయని, ఆ భూములను రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలులేదని తహసీల్దార్ నాగభూషణం తెలిపారు. కొందరు ఉద్యోగులు మార్కెట్ వాల్యూకు కొనుగోలు చేస్తామని దరఖాస్తు చేశారని, భూములు కొనుగోలు చేసేందుకు వీలులేదన్నారు. ఈ నిషేధిత భూములను సెక్షన్ 22ఏ నుంచి తొలగించేందుకు కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామన్నారు. వీటిపై అభ్యంతరాలుంటే 10 రోజుల్లో తహసీల్దార్ కార్యాలయానికి రాత పూర్వకంగా తెలపాలన్నారు.

రప్పా రప్పా అంటూ రోడ్లపై తిరిగితే చూస్తూ ఊరుకోవాలా



» మంత్రి రవీంద్ర ఆగ్రహం

గుడివాడ, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ మూకలు రప్పా రప్పా అంటూ రోడ్లపై తిరుగుతుంటే చూస్తూ ఊరుకోవాలా.. అని మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గుడివాడ విచ్చేసిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, సినిమా డైలాగులు చెబితే తప్పేంటని నిస్సిగ్గుగా జగన్ మాట్లాడటం దారుణమన్నారు. ఇప్పటికే జగన్ కోర్టు వాయిదాలకు రాకుండా తిరుగుతున్నాడని, చిత్తశుద్ధి ఉంటే కోర్టుకు హాజరై తన తప్పు లేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ టీడీపీ శ్రేణులపై కేసులు పెడితే అవి అక్రమ కేసులను నిరూపించుకున్నామన్నారు. నేడు నీతి కబుర్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చట్టానికి వ్యతిరేకంగా వెళ్లేవారిని సహించబోమన్నారు. బియ్యం దొంగ పేర్ని నానితో రెచ్చగొట్టించే వ్యాఖ్యాలు చేయిస్తున్నారని ఆరోపించారు. జగన్ విధానాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఏడాదిగా రాష్ట్రం ప్రశాంతంగా ఉందని, అభివృద్ధి అంటే తెలియని జగన్ బృందానికి రాష్ట్రం అభివృద్ధి చెందటం ఇష్టం లేదన్నారు. అందుకే అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 64లక్షల పెన్షన్‌లను అందిస్తున్నామని, రికార్డుస్థాయిలో 67లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం అందించినట్టు మంత్రి అన్నారు. సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, నాయకులు రామధేను వేణుబాబు, ఆకునూరి కనకాంబరం తదితరులు పాల్గొన్నారు.

డబ్బంతా దుబాయిలోనే..

(5వ పేజీ తరువాయి)

వివరాలు మాత్రం పోలీసులకు తెలియలేదు. అక్కడ ట్రేడింగ్ కార్యకలాపాలు నిర్వహించడానికి ఈ కంపెనీలు ఏర్పాటు చేసినట్టు తెలిసింది. సిబ్బందిని కూడా నియమించుకున్నట్టు సమాచారం. ఆదిత్య పోలీసులకు చిక్కకపోయి ఉంటే.. దుబాయిలో కార్యకలాపాలు ప్రారంభమయ్యేవని భావిస్తున్నారు. తమకు ఇవ్వాల్సిన డబ్బు కోసం ఏజెంట్లు, ఖాతాదారులు అడిగినప్పుడు దుబాయిలో కొత్త కంపెనీలు ఏర్పాటు చేస్తున్నామని, అక్కడ ట్రేడింగ్ మొదలు కాగానే బకాయిలు చెల్లిస్తానని నమ్మించాడు. ఇదంతా నిజమేనని వారంతా నమ్మారు. ఇక్కడ ఏజెంట్లు, ఖాతాదారుల ద్వారా సేకరించిన డబ్బును ఆదిత్య దుబాయిలో నడుస్తున్న కబానా ట్రేడింగ్ కంపెనీకి మళ్లించాడని తెలిసింది. దీంతోపాటు అక్కడి బ్యాంకుల్లో తెరిచిన మూడు ఖాతాల్లో ఉన్న నిల్వల వివరాలు ఇవ్వాలని పోలీసులు ఈ-మెయిల్ పంపారు. ఇప్పటి వరకు ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ద్వారా లేఖలు పంపాలని నిర్ణయించారు.

పన్నుకు ఎగనామం

ఆదిత్య.. ఖాతాదారులు, ఏజెంట్ల నుంచి పెట్టుబడులను వేర్వేరు కంపెనీల పేర్లతో స్వీకరించాడు. ఇందులో మోక్షిత ట్రేడింగ్ కంపెనీ ఒకటి. ముందుగా ఆదిత్య.. అద్విక ట్రేడింగ్ కంపెనీని ప్రారంభించాడు. దీని కార్యాలయం మురళీ ఫార్చ్యూన్ వీధిలో ఉండేది. తర్వాత కరెన్సీ నగర్‌కు మార్చాడు. అక్కడి నుంచి ఎన్టీఆర్ కాలనీలోని ఈఎస్ఐ రోడ్డులోకి మార్చాడు. ఇక్కడ కార్యాలయం బయట మోక్షిత ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఫ్లెక్సీ అతికించి ఉంది. దీంతో ఆదిత్య వేర్వేరు పేర్లతో పెట్టుబడులను స్వీకరించాడని తేలింది. ఒకే కంపెనీ పేరుతో కోట్ల రూపాయల లావాదేవీలు జరిగితే పన్ను ఎక్కువగా చెల్లించాల్సి వస్తుందని భావించాడు. అందుకోసమే ఆదిత్య వేర్వేరు పేర్లతో ట్రేడింగ్ కంపెనీలు ఏర్పాటు చేసి పెట్టుబడులు స్వీకరించాడు. ఈ ట్రేడింగ్ కార్యకలాపాల కోసం స్టాక్ మార్కెట్‌లో పేరు ప్రఖ్యాతలు ఉన్న రాకేశ్ ఝున్‌ఝున్‌వాలా, ముంబైలోని దలాల్ స్ట్రీట్‌లోని ధన్ అనే వ్యక్తులను కలిసినట్టు తెలిసింది.

అంచనాల అంచున..

(5వ పేజీ తరువాయి)

పెంచాలి. ఈ తరహా పనులన్నీ ప్రతిపాదనల దశలో ఉన్నాయి. జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో ఉన్న పైపులైన్లకు అనుబంధంగా 30 నుంచి 100 మీటర్ల మేర పైపులైన్లు వేయాల్సి ఉండగా, ఇప్పటివరకు నగం పనులు కూడా పూర్తిచేయలేదు. నూతన చెరువుల తవ్వకం, పైపులైన్ల ఏర్పాటు పనులను పక్కనే పెట్టేశారు. ఉదాహరణకు బందరు మండలం చిన్నాపురం పంచాయతీలో ఏడు వేల మందికిపైగా జనాభా ఉన్నారు. ఈ పంచాయతీ పరిధిలోని ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు భోగిరెడ్డిపల్లి వద్ద 20 ఎకరాలు కొని, తాగునీటి చెరువును తవ్వాలనే ప్రతిపాదన ఉంది. వివిధ కారణాలతో ఈ చెరువుకు భూమి కొనే ప్రక్రియ ముందుకు సాగలేదు. ఇదే పంచాయతీలోని అన్ని ఆవాసాలకు తాగునీటిని అందించేందుకు 10 కిలోమీటర్ల మేర నూతన పైపులైన్ వేయాలని జల్‌జీవన్ మిషన్ ద్వారా అంచనాలు రూపొందించారు. ఈ ప్రతిపాదన ముందుకు సాగడంలేదు. జిల్లాలోని అన్ని పంచాయతీల్లోనూ తాగునీటి సరఫరాకు సంబంధించి పనుల ప్రతిపాదనలు కాగితాలను దాటక పోవడంతో జల్ జీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పనులు ఎప్పటికి ప్రారంభించి, ఎప్పటికి పూర్తి చేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.

ప్రకృతి పండుగకు వేళాయె

(5వ పేజీ తరువాయి)



మూలవిరాట్‌తో పాటు ఆలయ ప్రాంగణంలోని అన్ని ఉపాలయాల్లో కొలువైన దేవతా మూర్తులను మూడు రోజులు రకరకాల కూరగాయలు, ఆకుకూరలతో అలంకరిస్తారు. చివరి రోజు శాంతి హోమాలు, పూర్ణాహుతి నిర్వహిస్తారు. శాకంబరీ ఉత్సవాల సందర్భంగా ఆలయంలో అలకరించేందుకు కూరగాయల తోరణాలను సిద్ధంచేసే కార్యక్రమం సోమవారం జరిగింది. 200 మంది వేద పండితులు, అర్చకులు, సిబ్బంది, సహాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈవో శీనానాయక్ తొలిపూజ చేసి, కాయగూరల తోరణాలను గుచ్చి ఉత్సవ ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు.

ఉదయం 10-2 గంటల వరకు వీఐపీ దర్శనాలకు బ్రేక్

శాకంబరీ ఉత్సవాలు, ఆషాఢ సారె సంబరాలకు భక్తులు అధిక సంఖ్యలో వస్తున్న నేపథ్యంలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు రోజూ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వీఐపీల దర్శనాలను రద్దు చేస్తున్నట్లు ఈవో శీనానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం సజావుగా కల్పించేందుకు తీసుకునే చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని, సహకరించాలని కోరారు. రూ.500 టికెట్‌తో అంతరాలయ దర్శనాన్ని కూడా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వ్యవహారంపై దుర్గగుడి దత్తత ఆలయాల ఏఈవో తిరుమలేశ్ రావును వివరణ అడగ్గా, గూడవల్లి శ్రీకోదండ రామాలయానికి చెందిన భూముల గురించి తనకు పూర్తిగా తెలియదని, ఇటీవలే బాధ్యతలు తీసుకున్నానన్నారు.

ఎందుకిట్లు?

(5వ పేజీ తరువాయి)

జరిగినా వాటి నాణ్యతను పరిశీలించటంతో పాటు వర్క్ ఆర్డర్ ప్రకారం నిర్దేశించిన పరిమాణంలో మెటీరియల్ కొన్నారా? లేదా? వాటి వాస్తవ పరిమాణం ఎంత? ఏ రకానికి చెందినవి? సర్టిఫై చేసినవా? కాదా? వాటి నాణ్యత ఎలా ఉంది? ఇలా అనేక అంశాలను పరిశీలిస్తారు. పరిశీలన తర్వాతే ధ్రువీకరించి బిల్లు చెల్లింపులు జరుగుతాయి. రెండేళ్ల కిందట ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) గాయత్రి దాదాపు రూ.కోటిన్నర విలువ చేసే టూల్స్‌ను విజయవాడలోని క్వాలిటీ కంట్రోల్ కేంద్రానికి తెప్పించారు. ఇంటిదొంగలే వీటిని మాయం చేసి బయట అమ్ముకున్నట్టు తెలుస్తోంది. విలువ రూ.కోటి ఉంటుందని సమాచారం. ఈ టెస్టింగ్ టూల్స్‌ను అసలు ఉపయోగించలేదని తెలుస్తోంది.

పరీక్షలు ఎలా చేశారు?

టెస్టింగ్ టూల్స్ లేకుండా క్వాలిటీ కంట్రోల్ పరీక్షలు ఎలా చేశారన్నది ప్రశ్నార్థకంగా మారింది. టూల్స్ ఉపయోగించకుండా పనుల పరిశీలన అసాధ్యం. కాంట్రాక్టర్లతో లాలూచీ పడి, పనులను టూల్స్‌తో చేసినట్టుగా రికార్డుల్లో చూపినట్టు తెలుస్తోంది. కాంట్రాక్టర్లతో ఉన్న సంబంధాల కారణంగా మమ.. అనిపించారనే ఆరోపణలు వస్తున్నాయి.

ఐదుగురు డీఈఈలు మారినా..

టూల్స్ ఇచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు క్వాలిటీ కంట్రోల్ విభాగానికి సంబంధించి ఐదుగురు డీఈఈలు మారారు. ప్రతి డీఈఈ బదిలీ అయిన సందర్భంలో బాధ్యతలు అప్పగించే ముందు వీటి లెక్కలను కొత్త డీఈఈకి తెలిపారు. కానీ, అలా చేయలేదు.

సాగు భూములు.. చెరువులుగా..

(5వ పేజీ తరువాయి)

లెక్కల్లో చేపల చెరువులుగా చూపిస్తున్నాయి. దేవదాయ భూములను ఇష్టానుసారంగా ప్రైవేట్ వ్యక్తులు మార్చుకునే వీల్లేదు. వ్యవసాయం కోసం తీసుకున్న భూములను చేపల చెరువులుగా మార్చే అధికారమూ ఉండదు.

మార్చిందెవరు?

నందివాడలోని 8 ఎకరాలను క్రమం తప్పకుండా లీజుకు ఇస్తున్నారు. లీజులకు తీసుకున్న వారిలో ఎవరు చేపల చెరువు తవ్వారో తెలుసుకోవడం గగనంగా మారింది. కొంతకాలంగా చేపల చెరువుగా కొనసాగుతుండటంతో అసలు ఎప్పటి నుంచి ఈ వ్యవహారం నడిచిందనేది ప్రశ్నార్థకంగా ఉంది. లీజుల ఫైల్‌ను పరిశీలిస్తే.. అసలు సూత్రధారి ఎవరనేది తెలుస్తుంది. వ్యవసాయ లీజులకు తీసుకున్నవారు కాకుండా, మొదటిసారిగా చేపల చెరువు పేరుతో లీజు తీసుకున్నదెవరన్నది తెలుసుకుంటే విషయం బయటపడే అవకాశముంది.

దేవదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు

వ్యవసాయ భూములు చేపల చెరువులుగా మారిపోయిన ఉదంతంపై పలువురు ఆధారాలతో సహా దేవదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విచారణ జరపాలని కమిషనర్ కార్యాలయం నుంచి జిల్లా దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఆదేశాలు అందాయి.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	110, 118, 129
చికెన్ విత్ స్కిన్	210
చికెన్ స్కిన్‌లెస్	220

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 570

ఆస్తిపన్ను త్వరితగతిన వసూలు చేయాలి

కానూరు, జూలై 7 (ఆంధ్రజ్యోతి): తాడిగడప మున్సిపాలిటీలోని నాలుగు గ్రామా ల్లో త్వరత గతిన ఆస్తిపన్ను వసూలు చేయాలని రాష్ట్ర మున్సిపల్ పరిపాలనా విభాగం కమిషనర్ అండ్ డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో తాడిగడప కమిషనర్ షేక్ నజీర్‌ను ఆదేశించారు. సోమవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా పురసేవా యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇందుకోసం అవసరమైన సమావేశాలు నిర్వహించాలని షేక్ నజీర్‌ను కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషనర్‌తోపాటు మెప్మా ఎండీ కూడా పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో వివరాలు వింటున్న కమిషనర్ షేక్ నజీర్





బాపులపాడు ఎంజీనగర్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు.. కానూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ ఉపాధ్యక్షుడు శంకరబాబు.. ఆరుగొలనులో..

ఎన్నికల హామీలు నెరవేరుస్తాం

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్




సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు.. గండిగుంటలో ప్రజాసమస్యలు వింటున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

ప్రసాదంపాడు, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : అసెంబ్లీ ఎన్నికలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవే రుస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. సోమవారం విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతు న్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారుకు ఆదేశాలిచ్చారు. అనంతరం నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ మండల అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, చాగంటి కృష్ణ, కోనేరు సందీప్, కోనేరు పెద్దబాబు, మాజీ సర్పంచ్ వరికూటి కోటేశ్వరరావు, పరుచూరి నరేష్, గూడవల్లి నర్సయ్య, బొప్పన హరికృష్ణ, కొల్లా ఆనంద్, బండి నాని పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన సంక్షేమం

హనుమాన్‌జంక్షన్ : పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తున్న ట్లు టీడీపీ బాపులపాడు మండల అధ్యక్షుడు దయా ల రాజేశ్వరరావు అన్నారు. సోమవారం బాపుల పాడు ఎంజీనగర్‌లో టీడీపీ జంక్షన్ పట్టణ అధ్యక్షు డు అట్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, చిన్నాల లక్ష్మీనారాయణ, దయాల రాజీవ్, కర్రా పాల్, వార్డు సభ్యులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనతోనే సంక్షేమాభివృద్ధి

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : సంక్షేమ పథకాలు సకాలంలో ప్రజలకు చేరడానికి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని అధ్యక్షుడు బేతా శేషుకుమార్ తెలిపారు. ఆరుగొలనులో సోమవారం సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించి ఇం టింటా తిరుగుతూ కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి అన్నే అనిల్‌కుమార్, పీఎసీఎస్ మాజీ అధ్యక్షుడు తుమ్మల బ్రహ్మాజీ, మద్దాల వెంకటేశ్వర రావు, జనసేన నాయకుడు వీరం వినయ్‌కుమార్, రావులపాటి భానుకుమార్, శంకరరావు, చిన్నం మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నేతృత్వంలోనే రాష్ట్ర ప్రగతి

పెనమలూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృ త్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని టీడీపీ నేతలు యా ర్లగడ్డ సుచిత్ర, కోయ ఆనంద్‌ప్రసాద్, మారుపూడి ధనకోటేశ్వరరావు, శొంఠి శివరాంప్రసాద్ పేర్కొ న్నారు. సోమవారం సనత్‌నగర్, పెనమలూరు, కేసీపీ కాలనీ, యనమలకుదురులలో జరిగిన సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో పరిశీలకులు జువ్వాది రాంబాబు, తోటకూర ఉదయభాస్కర్, గూడవల్లి పూర్ణ, యలమంచిలి ప్రసాద్, షేక్ సుబాని, చిగురు పాటి శ్రీనివాసరావు, కొక్కిలిగడ్డ సంగీతరావు, అవుల పవన్‌కుమార్, శంకర గోపీనాథ్, బాలరంగనాథ్, గొల్ల పూడి నాని, షేక్ ఇమాం తదితరులు పాల్గొన్నారు.

కానూరులో..

కానూరు: కానూరు అశోక్‌నగర్ ఆహ్వానం కల్యా ణ మండపం ప్రాంతంలో సోమవారం టీడీపీ నేతలు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. స్థానికంగా ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసు కువస్తే యుద్ధప్రాతిపదిక మీద పరిష్కారానికి కృషి చేస్తామని టీడీపీ నేతలు హామీఇచ్చారు. కార్యక్ర మంలో టీడీపీ ఉపాధ్యక్షుడు వెలగపూడి శంకర బాబు, నేతలు కె. వెంకటేశ్వరరావు, పవన్‌కుమార్, హిమామ్, రఫీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవస్థలను నాశనం చేసిన వైసీపీ

ఉయ్యూరు : వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. గండిగుంటలో సోమవారం సుపరిపాలనో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించి సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటా వివరించా రు. సర్పంచ్ గెత్తం అనుపమ, టీడీపీ నాయకులు గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, కొండా ప్రవీణ్, ఉ య్యూరు చైర్మన్ సత్యనారాయణ, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, మాజీ సర్పంచ్ సాంబశివరావు, నీటి సంఘం అధ్యక్షుడు యుగంధర్ ప్రసాద్ పాల్గొన్నారు.

● ఉయ్యూరు 4వ వార్డులో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ పర్యటించి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించారు.

సీపీఐ జిల్లా మహాసభలు నేటి నుంచి

గన్నవరం, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : పాలకులు అవలంభిస్తున్న విధానాలపై కమ్యూనిస్టు పార్టీలు నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటాయని సీపీఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాల విధానం వల్ల ప్రజలు, కార్మికులు కర్షకులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించిన ఏ ప్రభుత్వం రాణించిన చరిత్ర లేదన్నారు. పోరాటాల గడ్డలో పార్టీ జిల్లా మహాసభ నిర్వహించడం అభినందనీయమన్నారు. తొలి రోజు మూడు బొమ్మల సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో సీపీఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పెద్దు వాసుదేవరావు, కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి పాల్గొన్నారు.



శ్మశాన వాటిక అభివృద్ధి కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న దాత

దాతల సహకారంతోనే అభివృద్ధి

గన్నవరం, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : దాతల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ప్రముఖ న్యాయవాది కె.వి.రమణ అన్నారు. దావాజీగూడెం అల్లాపురం సంయుక్త శ్మశాన వాటిక అభివృద్ధికి విద్యానగర్‌కు చెందిన పొట్లూరి శ్రీనివాసరావు అతని కుమారుడు ఆనంద భార్గవ్ జ్ఞాపకార్థం రూ. 1,03,000 నగదును సోమవారం శ్మశానవాటిక అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజం అభివృద్ధి చెందాలంటే దాతలు కూడా ముందుకు రావాల న్నారు. దాతల సహకారంతోనే గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, రోడ్లు, శ్మశాన వాటికలు అభివృద్ధి చెందుతున్నాయ న్నారు. దావాజీగూడెం, అల్లాపురం స్మశాన వాటిక ప్రభుత్వంతో పాటు దాతల సహకారంతోనే శరవేగంగా అభివృద్ధి చెందిదని తెలిపారు. మాజీ వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య, శ్మశానవాటిక అభివృద్ధి కమిటీ సభ్యులు కారంపూడి సుబ్బారావు, గొంది పూర్ణచంద్రరావు, గుర్రం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం



గన్నవరం, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మార్పీఎస్ ఉద్యమంతోనే మాదిగలకు గుర్తింపు లభించిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచేటి మురళీ అన్నారు. మండలం లోని పలు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మురళీ, 31 ఏళ్ల ఉద్యమ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ పద్మశ్రీ మంద కృష్ణమాదిగ నాయకత్వంలో సాధించిందన్నారు. బీబీగూడెంలో నాయకులు దొండపాటి శేఖర్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ధర్మయ్య, ఇశ్రాయేలు ప్రభుదాస్, మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ రూరల్ : నున్నలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సోమ వారం ఘనంగా జరిగింది. నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి మంద వేణుమాదిగ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సంఘం నేత విక్టర్‌బాబు, గ్రామ టీడీపీ అధ్యక్షులు కలకోటి శ్రీనివాసరెడ్డి, మాదు శివరాం ప్రసాద్, కాటూరి శ్రీను, జనసేన నేత మండా యుగంధర్, యార్కారెడ్డి నాగిరెడ్డి, దండు సుబ్రమణ్యరాజు, చిలిమంత కోటేశ్వరావు, తగరం బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న నరసింహారావు

పోరంకిలో సీఐటీయూ బైక్ ర్యాలీ

పెనమలూరు, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : దేశవ్యాప్తంగా ఈ నెల 9న జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీ యూ ఆధ్వర్యంలో సోమవారం పెనమలూరు మండలంలో బైక్ ర్యాలీ నిర్వ హించారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరిం చాలని, ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ బైక్ ర్యాలీలో నినాదాలు చేశారు. న్యూ ఆటోనగర్‌లోని అన్ని కంపెనీలకు తిరిగి సమ్మె నోటీసులు, కరపత్రాలు పంచారు. ముందుగా పోరంకిలోని సీఐటీయూ కార్యాలయం వద్ద బైక్ ర్యాలీని సీఐటీయూ నాయకులు వై నర సింహారావు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో సీఐటీయూ నాయకులు షేక్ ఖాసిం, గోపీమూర్తి, షేక్ బాబు, రెడ్డి, ఏడుకొండలు, రత్నకరుణ, రాజు, మైకు వేణు, సత్యనారాయణ, సింహాచలం, పాతాళ లక్ష్మి పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు మట్టి అక్రమ తవ్వకాలపై వినతిపత్రం అందజేస్తున్న కొత్తూరు తాడేపల్లి వాసులు

మట్టి అక్రమ తవ్వకాలు నిలుపుదల చేయాలి

కలెక్టర్‌కు కొత్తూరు తాడేపల్లి గ్రామస్థుల వినతి

కలెక్టరేట్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): కొత్తూరు తాడేపల్లి పంచా యతీలోని కొత్తూరు చెరువులో 5 వేల క్యూబిక్ మీటర్ల అనుమతులు తీసుకొని, లక్షకు పైగా క్యూబిక్ మీటర్ల మట్టిని అక్రమంగా తవ్వుకుపో తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో కలెక్టర్‌కు కొత్తూరు తాడేపల్లి వాసులు వినతిపత్రం సమర్పించారు. కొన్ని లక్షల రూపాయల విలువైన మట్టిని ఇటుక బట్టీలకు, ప్రైవేట్ వెంచర్లకు, రియల్ ఎస్టేట్ భూములకు తవ్వకాలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇవేకాక చెరువుకు తూర్పున వేల ట్రాక్టర్ల మట్టిని ప్రైవేట్ వెంచర్లకు, ఇటుక బట్టీలకు తీసుకెళ్లేందుకు నిల్వ చేశారని కలెక్టర్‌కు విన్నవించారు.



గంగానమ్మకు ఆషాఢ సారె

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూలై 7(ఆంధ్రజ్యోతి) : ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుతూ గంగానమ్మను తమఇంటి ఆడపడు చుగా భావించి ఆషాఢమాసంలో సారె సమర్పించడం ఆనవాయితీ అని గన్నవరం ఖండ సేవా ప్రముఖ్ యడవల్లి పాండురంగారావు తెలిపారు. బండారుగూడెం, బిళ్లనపల్లి గ్రామాల్లో గోవింద నామ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం గంగానమ్మకు సారె కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎఫ్(సమరసత సేవా ఫౌండేషన్)భక్తి బృంద సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనలో భాగస్వాములు కావాలి

కలెక్టర్ డీకే బాలాజీ

ఉయ్యూరు, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : పేదరిక నిర్మూలనలో భాగస్వాములు కావాలని కలెక్టర్ డీకే బాలాజీ విశ్వశాంతి విద్యా సంస్థల యాజమాన్యాన్ని కోరారు. విశ్వశాంతి విద్యా సంస్థలను సోమ వారం జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మతో కలసి సం దర్శించారు. సంస్థ చైర్మన్ మాదల సుబ్రమణ్యేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూర్యశేఖర్ తదితరులతో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని సంస్థ చైర్మన్ మాదల సుబ్రమణ్యేశ్వరరావు హామీ ఇచ్చారు. కేఆర్‌సీ ఎస్డీసీ కలెక్టర్ శ్రీదేవి, నియోజకవర్గ అధికారి మురళికిషోర్ పాల్గొన్నారు.



విశ్వశాంతి స్కూల్ ఆవరణలో పీ-4 కార్యక్రమంపై అధికారులతో సమీక్ష జరుపుతున్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



కుట్టుశిక్షణ పొందినవారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రిన్సిపాల్ శివనాథ్

కుట్టు, అల్లికలతో స్వయం ఉపాధి

ఉయ్యూరు, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : కుట్టు, అల్లికలు, డిజై న్లు నేర్చుకుని స్వయం ఉపాధితో పాటు మరికొంత మందికి ఉపాధి కల్పించవచ్చని ఏజీ అండ్ఎస్ జీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ శివనాథ్ అన్నారు. కళాశాల స్వర్ణోత్సవాలు పురస్కరించుకుని మహిళాస్ఫూర్తి ఆధ్వర్యంలో విద్యార్థినులకు నిర్వహించిన కుట్టు శిక్షణ ముగిపు సందర్భంగా కళాశాలలో సోమవారం శిక్షణ పొందిన వారికి మహిళా స్ఫూర్తి అధ్యక్షురాలు పి.భువనేశ్వరీదేవి సర్టిఫికెట్లు అందజే శారు. ఎం.వి. శాంతి, కో కన్వీనర్ ఆర్.వి.అపర్ణారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా మొహర్రం ర్యాలీ

హనుమాన్‌జంక్షన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : మొహర్రం పర్వదినం సందర్భంగా స్థానిక కెఎస్ టాకీస్ రోడ్డులోని షేక్ వలీ బాబా సంస్థానం నిర్వా హకులు ఆసీఫ్ బాబా (కిళ్లీబాబా) ఆధ్వర్యంలో భక్తులు ఆదివారం రాత్రి ర్యాలీ నిర్వహించారు. బాబా నివాసం దగ్గర నుంచి పీర్లు చేతపట్టి గుర్రాలు, అలంకరించిన వాహనాలతో ఏలూరు రోడ్డులోని మసీదు మీదుగా తిరిగి బాబా నివాసం వరకు ర్యాలీ సాగింది.

రోడ్డు నిబంధనలు పాటించాలి

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : మైనర్లు వాహనాలు నడిపినా, మితిమీరిన వేగంతో, మద్యం సేవించి వాహ నాలు నడుపుతూ తోటి ప్రయాణికులకు, ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై చట్టరీత్యా కఠినంగా వ్యవహరిస్తామని వీరవల్లి ఎస్సై ఎం. శ్రీనివాస్ హెచ్చరించారు. వీరవల్లి, కోడూరుపాడు వద్ద జాతీయ రహదారిపై సోమవారం వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. వీరవల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకూ 8మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తిం చామని, వాహనాలను స్వాధీనం చేసుకుని నూజివీడు కోర్టుకు తర లించగా ఒకరికి జైలు శిక్ష విధించగా, మిగిలిన 7గురు నిందితులకు ఒక్కొక్కరికీ రూ.10వేలు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

దుర్గమ్మ ఉత్సవానికి కూరగాయలు



ఉయ్యూరు, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : విజయ వాడ కనక దుర్గమ్మ శాకం బరి ఉత్సవానికి సుధీర్ టిబర్ డిపో, చినఓగిరాల రైతులు రూ. 50వేలు విలువ చేసే కూరగాయ లు సోమవారం అందజే శారు. ప్రతి ఏడాది అమ్మవారి శాకంబరి ఉత్సవా నికి చిన ఓగిరాల పరిసర గ్రామాలకు చెందిన రైతులు కూరగాయలు అన వాయితీగా అందజేస్తుంటామని పాలడుగు రమేష్, దోనేపూడి శివాజీ, మరీదు శివశంకరరావు తెలిపారు.

తాడిగడప మునిసిపాలిటీ సమగ్రాభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే బోడె ప్రసాద్



పోరంకి విష్ణుపురం కాలనీలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : తాడిగడప మునిసిపాలిటీని దశలవా రీగా సమగ్రాభివృద్ధి చేయడానికి ప్రణాళి కలు సిద్ధం చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పోరంకి విష్ణుపురం కాలనీలో 86 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. నూతనంగా ఏర్పడ్డ మునిసిపాలిటీ కావడం, గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో అభివృ ద్ధికి ఆమడ దూరంలో ఉందని కనీస మౌ లిక సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తా నని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కానూ రు ప్రధాన రోడ్డు, తాడిగడపలో లింకు రోడ్లు, పోరంకిలో అంతర్గత రోడ్లు, డ్రెయిన్ల అభివృ ద్ధికి ప్రతిపాదనలు తయారవుతున్నాయని, త్వరలో మిగిలిన పనుల పూర్తికి కృషి చేస్తా నని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులున్నా రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ తాడిగడప అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి
డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235549

WANTED
» క్లాస్ ఇన్‌ఛార్జెస్ (M) జీ: 12K, హాస్టల్ వార్డెన్స్ (M), జీ:10K వ: 25-45, అనుభవంగలవారు కావలెను. గౌతం డిగ్రీ కాలేజ్, మోడ్రన్ సూ.మార్కెట్ ఎదురు, బెంజ్‌సర్కిల్ ✆ 88971 72345
AJB -148

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ.290/-
కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868,
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733,
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు
ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609
పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777,
వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240,
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240



అల్యూమినియం కప్ బోర్డు ఫ్యాక్టరీ

పారిశ్రామిక పేట

మారుతున్న జగ్గయ్యపేట ముఖ చిత్రం

- సిమెంట్ సిటీ నుంచి డిఫెన్స్ క్లస్టర్ దిశగా అడుగులు
- మూడు దశాబ్దాలుగా పురోభివృద్ధి వైపు పయనం



అల్ట్రా టెక్ కంపెనీ

ఆంధ్రజ్యోతి, జగ్గయ్యపేట: రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న ఒక ముఖ్యమైన పట్టణం జగ్గయ్యపేట. మూడు దశాబ్దాలుగా పారిశ్రామిక కేంద్రంగా గణనీయమైన పరిణామం సాధించింది. ఒకప్పుడు 108 దేవాలయాలు, ధనంబోడు బౌద్ధారామంతో ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతం, సున్నపురాయి, కాకిరాయి నిక్షేపాల గుర్తింపుతో 1980 నుంచి సిమెంట్ పరిశ్రమలకు కేంద్రంగా మారింది. రామ్‌కో, అల్ట్రాటెక్, కేసీపీ, కాకతీయ, హేమాద్రి వంటి ప్రముఖ సిమెంట్ కర్మాగారాల స్థాపనతో జగ్గయ్యపేట సిమెంట్ సిటీగా గుర్తింపు పొందింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు సున్నపురాయి సరఫరా, ప్రత్యేక వీఎస్పీ లైమ్‌స్టోన్ మైన్స్, టౌన్‌షిప్ ఏర్పాటు ఈ ప్రాంత ఆర్థిక వృద్ధికి దోహదపడ్డాయి. 1990లో నెట్టెం రఘురాం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జాతీయ రహదారిపై హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిపైనున్న జగ్గయ్యపేటలో పారిశ్రామికవాడ, ఆటోనగర్ ఏర్పాటు చేయబడ్డాయి. షేర్‌మహ్మద్‌పేట, రావికంపాడు, తిరుమలగిరి పరిధిలో 150 ఎకరాల్లో దీన్ని స్థాపించడంతో రవాణా, ఆటోమొబైల్ రంగాల విస్తరణకు దారితీశాయి. 10-15 ఏళ్లుగా ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, శ్రీరాం తాతయ్య కృషితో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యాలు వంటి మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో ఫర్నిచర్,



స్క్రాపింగ్ ఇండస్ట్రీ

ప్రీ ఇంజనీరింగ్ బిల్డింగ్స్, లైట్‌వెయిట్ ఫ్లైయాష్ బ్రిక్స్, అల్యూమినియం కబోర్డులు, వంటి పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. గతంలో స్పిన్నింగ్ మిల్లులు పెద్దసంఖ్యలో ఉన్నా ప్రస్తుతం కొన్నే నడుస్తున్నాయి. భీమవరం గట్టు వెనుకాల పలు ఫార్మా కంపెనీలు వచ్చాయి. రసాయన వ్యర్థాలను శుద్ధి చేసే రీసైక్లింగ్ యూనిట్‌లో రాష్ట్రంలో ఉన్న అతి తక్కువ యూనిట్‌లో ఒకటి ఇక్కడ నెలకొల్పారు. ప్రపంచ స్థాయిలో పారామౌంట్ ప్రీ ఇంజనీరింగ్ బిల్డింగ్స్ కంపెనీ ఈ ప్రాంతంలో ప్రముఖంగా నిలిచింది. కాలం చెల్లిన వాహనాలను స్క్రాప్‌గా మార్చే ఇండస్ట్రీ కూడా ఇక్కడే నెలకొల్పారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా వర్చ్యువల్‌గా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. తాజాగా కూటమి ప్రభుత్వం డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం, అధికారుల భూముల పరిశీలనతో పేటకు జాతీయ స్థాయిలో గుర్తింపు, యువతకు ఉద్యోగావకాశాలు వచ్చే అవకాశం ఉందని స్థానికుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. చంద్రబాబు గతంలో హోసూర్ (కర్ణాటక) తరహాలో జగ్గయ్యపేటను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు, ఇది స్థానికుల ఆకాంక్షగా మిగిలింది. ఈ డిఫెన్స్ క్లస్టర్‌తో రక్షణ రంగ ఉత్పత్తుల తయారీలో జగ్గయ్యపేట కొత్త శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంది.



చోరీ వివరాలను తెలుపుతున్న డీఎస్పీ ధీరజ్ వినీల్

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

- గుడివాడ డీఎస్పీ ధీరజ్ వినీల్


గుడివాడ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): జైలులో ఏర్పాడిన స్నేహం, దొంగ దారిని ఎంచుకుంది. అంతర్ జిల్లా దొంగల ముఠాగా ఏర్పడి 4 జిల్లాలో దొంగతనాలకు పాల్పడి చివరికి కటకటాల పాలయ్యారు. సోమవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ ధీరజ్ వినీల్ దొంగల ముఠా వివరాలను వెల్లడించారు. జైలులో కలిసిన అబ్దుల్ షబ్బీర్, ఎస్‌కె మున్నా (సిరి), కొటారి శ్రీనివాస్, తిరుమలశెట్టి ధనుష్, ప్రతిపాటి సంజయ్ ముఠాగా ఏర్పడి కృష్ణా, ఎన్టీఆర్, పశ్చిమ, ఏలూరు జిల్లాలో దొంగతనాలకు పాల్పడ్డారు. పామర్రు మండలం మలయప్పన్‌పేట చోరీకేసులో పోలీసులు, సీసీఎస్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ముఠా గుట్టును రట్టు చేశారు. రూ.8 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ ధీరజ్ తెలిపారు. కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన పోలీసులకు డీఎస్పీ రివార్డులు అందజేశారు. సీసీఎస్ సీఐ రమణమ్మ, పామర్రు సీఐ సుభాకర్, పామర్రు ఎస్ఐ రాజేంద్రప్రసాద్, సీసీఎస్ ఎస్ఐ స్వామిదాసు, సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో దివి మార్కెట్ కమిటీ

నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- జీవో విడుదల చేసిన వ్యవసాయ మార్కెటింగ్ శాఖ

అవనిగడ్డ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏడాది కాలంగా ఎదురుచూస్తున్న దివి మార్కెట్ కమిటీ పాలకవర్గం త్వరలో కొలువు తీరనుంది. కమిటీ ఛైర్మన్‌గా టీడీపీ సీనియర్, దళిత నేత కొల్లూరి వెంకటేశ్వరరావును నియమిస్తూ ప్రభుత్వం ప్రకటన విడుదల చేయగా, సోమవారం మార్కెట్ శాఖ జీవోను విడుదల చేసింది. వైస్ ఛైర్మన్‌గా జనసేన నేత రాజనాల వీరబాబు, పాలకవర్గ సభ్యులుగా విశ్వనాథపల్లి సోమేశ్వరరావు, ఉప్పల శివరాఘవ వరప్రసాద్, తలశిల లలిత, పుప్పాల యేసు, షేక్ పర్వీనా, మాతంగి వెంకటేశ్వరమ్మ, పిల్లి మహేశ్వరి, కొక్కిలిగడ్డ లక్ష్మీకుమారి, జరుగు ఆదినారాయణ, తానంకి సరస్వతీ, మంగళగిరి శ్రీనివాసరావు, పిరాటి శిరీష, మెరకనపల్లి నరేష్‌ను నియమిస్తూ జీవో విడుదల చేసింది. జిల్లా ముఖ్య నేతల అందుబాటును పరిగణలోకి తీసుకుని త్వరలోనే దివి మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార తేదీని ఖరారు చేస్తామని, టీడీపీ నియోజకవర్గ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. నూతన పాలకవర్గాన్ని నేతలు కనపర్తి శ్రీనివాసరావు, బొబ్బా గోవర్ధన్ శుభాకాంక్షలు తెలిపారు.



ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటిని తోడుతున్న రైతులు

ఎండుతున్న వరి నారుమడులు

- ఇంజన్లతో రక్షించుకుంటున్న రైతులు

కూచిపూడి, జూలై 7 (ఆంధ్రజ్యోతి): కాలువలకు పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల కాకపోవటం, వరుణుడు ముఖం చాటేయటంతో నారుమడులు రక్షించుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. జూలై నెల 2వ వారం సమీపిస్తున్నా చినుకు పడకపోవటం, ఉష్ణోగ్రతలు పెరగటంతో నారుమడులు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో నారుమడులు రక్షించుకునేందుకు వేలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. కారకంపాడు, పెదముత్తేవి, చినముత్తేవి, కాజ, కోసూరు, మొవ్వ, కూచిపూడి, పెదపూడి గ్రామాల్లో ఈ పరిస్థితులను రైతులు ఎదుర్కొంటున్నారు. మొవ్వ మండలంలో బోర్ల కింద పోసిన నారుమడులు సిద్ధం కావటంతో నాట్లు ముమ్మరంగా సాగుతుండటంతో బోర్ల సదుపాయం లేని గ్రామాల్లో నారుమడులు రక్షించుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. మొవ్వలో 11250 హెక్టార్లలో ఈ ఏడాది రైతులు ఖరీఫ్ సాగు చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు.

అసభ్య ప్రవర్తన కేసులో నిందితుడికి

ఐదేళ్ల జైలు, జరిమానా

విజయవాడ లీగల్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడిపై నేరం రుజువుకావడంతో ఐదేళ్ల జైలుశిక్ష, రూ.4వేల జరిమానా విధిస్తూ పోక్సోకోర్టు న్యాయమూర్తి వీ భవానీ సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం నున్న పోలీసు స్టేషన్ పరిధిలోని వాంబేకాలనీలో ఫిర్యాది తన కుటుంబంతో కలిసి నివసిస్తోంది. ఫిర్యాది కూలిపనులు చేస్తుంటుంది. ఫిర్యాది పెద్ద కుమార్తె (6) అంగన్‌వాడీ స్కూల్‌లో చదువుకొంటోంది. ప్రతిరోజు లానే బాలికను ఇంటి వద్ద వదిలి పనికి వెళ్లింది. ఇంటి బయట ఆడుకొంటున్న బాలికను అదే ప్రాంతానికి చెందిన ఊరదండం సింహాచలం (25) ఒళ్లో కూర్చోబెట్టుకొని అసభ్యంగా ప్రవర్తించాడు. ఇది గమనించిన ఇంటి పక్కన మహిళ గద్దించడంతో పారిపోయాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పీపీ వీ కృష్ణవేణి 9 మంది సాక్షులను విచారించగా కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి, పై విధంగా శిక్ష విధిస్తూ బాధిత బాలికకు రూ.లక్ష నష్టపరిహారం వచ్చేలా చూడాలని జిల్లా లీగల్‌సెల్ అథారిటీని ఆదేశించారు.

సమయపాలన పాటించకుంటే సస్పెన్షన్

- ఉదయం 9.30 కల్లా గ్రీవెన్స్ హాల్ డోర్లు బంద్
- ఆలస్యంగా వచ్చే జిల్లా అధికారులపై వేటు తప్పదు
- సమయపాలనే అధికారుల పనితీరుకు గీటురాయి : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

కలెక్టరేట్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) సమావేశానికి జిల్లా అధికారులు సమయపాలన పాటించకుంటే సస్పెన్షన్ చేసేందుకు వెనుకాడబోమని, ఉదయం 9.30 గంటల కల్లా గ్రీవెన్స్ హాల్‌కు చేరుకోవాలని, లేదంటే వేటు తప్పదని కలెక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు. జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ హాల్ అయిన పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా అధికారులకు కలెక్టర్ నుంచి ఊహించని సంఘటన ఎదురైంది. ఈ గ్రీవెన్స్‌కు కలెక్టర్ లక్ష్మీశ ఉదయం 9.30 గంటలకు చేరుకొన్నారు. కొందరు అధికారులు ఆలస్యంగా రావడాన్ని గమనించిన ఆయన అసహనానికి గురై అధికారులకు ఈ మేరకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజాసమస్యల పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ వేదికను నిర్వహిస్తోందన్నారు. ప్రజల అర్జీలకు సమీక్ష నిర్వహించి పారదర్శకతతో పాటు పరిష్కారంలో ఎదురయ్యే సమస్యలను సమీక్షించి పరిష్కారం చూపేందుకు 9.30 గంటలకల్లా హాజరు కావాలని పంపిన సమాచారాన్ని కొందరు అధికారులు



ప్రజా సమస్యలు వింటున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

బేఖాతరు చేయడంపై విధులపట్ల అలసత్వం ప్రదర్శిస్తున్నట్టు భావించాల్సి వస్తోందన్నారు. ఇకపై ఇలాంటి వాటిని ఉపేక్షించబోనన్నారు. 9.30 గంటలకు హాల్ డోర్లు మూసేయాలని హుకుం జారీచేశారు.

యువతకు శిక్షణ అందించండి

నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు పొందేలా జాబ్‌మేళాలను నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఉపాధి, శిక్షణ శాఖ అధికారులకు సూచించారు. స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు అనుగుణంగా లక్ష్యాలను సాధించేందుకు కలెక్టరేట్‌లో జిల్లా ఉపాధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగావకాశాలను కల్పించేందుకు జాబ్‌మేళాలను నిర్వహించాలన్నారు. అవసరమైతే నైపుణ్య శిక్షణను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు 53 జాబ్ మేళాలను నిర్వహించి 900 మందికి పైగా ఉపాధి అవకాశాలను కల్పించడం అభినందనీయమన్నారు. కలెక్టర్ వెంట జిల్లా ఉపాధి కల్పన అధికారి సి.మధుభూషణ్‌రావు, ఉపాధి కల్పన అధికారి (ఒకేషనల్ అండ్ గైడెన్స్) వైఎస్ బ్రహ్మం, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఎస్ శ్రీనివాసరావు ఉన్నారు.

ఏటీఎం మోడల్‌తో నిత్య ఆదాయం

ఏడాది పొడవునా ఆదాయం వచ్చేలా ఏటీఎం (ఎనీ టైమ్ మనీ) విధానంలో కూరగాయలు, ఆకుకూరలను పండించే విధానంపై పెద్ద ఎత్తున రైతులకు అవగాహన కల్పించి, ప్రోత్సహించాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ, ప్రజా భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం (ఏపీ సీఎన్ఎఫ్) విభాగాల ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో 7 సెంట్ల విస్తీర్ణంలో 22 రకాల విత్తనాలతో ఏటీఎం మోడల్ కూరగాయల పెంపకాన్ని కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఇలక్కియతో కలిసి సోమవారం ప్రారంభించారు. రైతులు రసాయన ఎరువులను విడనాడి ప్రకృతి వ్యవసాయం బాట పట్టేలా ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొనేలా చూడాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, డీపీఎం శంకర నాయక్, రీజనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అరుణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెగా పీటీఎం విజయవంతానికి కృషిచేయండి

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహదం చేసేలా ఈనెల 10న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ (పీటీఎం)ను నిర్వహించడం జరుగుతుందని, దీన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సోమవారం నగరంలోని బిషప్ అజరయ్య బాలికోన్నత పాఠశాలలో ప్రైవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ లక్ష్మీశ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పీటీఎంను నిర్వహించడం జరుగుతుందని, మినిట్ టు మినిట్ షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటల నుంచి 1 గంట వరకు కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని 1453 పాఠశాలల్లో 3 లక్షల 3 వేల 83 మంది విద్యార్థులతో పాటు 185 జూనియర్ కళాశాలలకు చెందిన దాదాపు 78,162 మంది విద్యార్థులున్నట్లు తెలిపారు. విద్యార్థులకు హోలిస్టిక్ కార్డులను అందచేయాలన్నారు. ప్రజాప్రతినిధులను, పూర్వ విద్యార్థులను, షైనింగ్ స్టార్స్‌ను, ఆహ్వానించి సత్కరించాలని సూచించారు. తల్లి పేరుతో ఒక మొక్క నాటడం ఈ ఏడాది థీమ్‌గా తీసుకుని, ఇంటి ఆవరణలో లేదా ఖాళీ స్థలంలో మొక్క నాటవచ్చన్నారు. డీఈవో యూవీ సుబ్బారావు, విద్యాసంస్థల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క స్వైర విహారం

- నలుగురికి తీవ్రగాయాలు
- బాధితులకు ఎమ్మెల్యే తాతయ్య పరామర్శ

జగ్గయ్యపేట, జూలై 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో తొర్రగుంటపాలెం-తిరుమలగిరి రోడ్డులో సోమవారం ఉదయం పిచ్చికుక్క స్వైర విహారం చేయటంతో నలుగురు తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగోల్లు గ్రామానికి చెందిన ఆవుల తిరుపతిరావు (45)ను, తొర్రగుంటపాలెంకు చెందిన వ్యాపారి టీ శ్రీనివాసరావు (50), కస్తూరి (45) అనే మహిళను, ఎన్జీవో కాలనీకి చెందిన ఏ వీరారెడ్డి (41)పై పిచ్చికుక్క దాడి చేయటంతో తీవ్ర రక్తగాయాలతో వారు ఆసుపత్రికి చేరారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కమిషనర్ తులసీ వెంకట కృష్ణారావును తీసుకుని ఆసుపత్రికి వచ్చి బాధితులను పరామర్శించారు. శ్రీనివాసరావుకు తీవ్రగాయాలవడంతో విజయవాడ తరలించగా, మిగిలిన వారికి ఇక్కడే చికిత్స చేస్తున్నారు. వీరే కాక పట్టణంలో సీతారాంపురానికి చెందిన పీ శ్రీనివాసరావు (42), విష్ణు ప్రియనగర్‌కు చెందిన ఎస్ రమాదేవి (52), కాకానినగర్‌కు చెందిన లోహిత్ (20), చిల్లకల్లుకు చెందిన ఆర్ పుల్లయ్య (50), తక్కెళ్లపాడుకు చెందిన డీ అరుణ కూడా కుక్కల బారిన పడటంతో వారికి ఆసుపత్రికి తీసుకువచ్చారు. ప్రతి రోజు 5-10 మంది వరకు ఆసుపత్రికి వస్తున్నారు. ఇక ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లే వారు ఇంకా ఎక్కువగా ఉంటారు. కౌన్సిల్ సమావేశాల్లో కుక్కల బెడద నివారించాలని కౌన్సిలర్లు మొత్తుకుంటున్నా అధికారులు చర్యలు చేపట్టటం లేదు. 2 నెలల క్రితం 200 కుక్కలను ఆపరేషన్లకు విజయవాడ తరలించారు. ఆ తర్వాత మళ్లీ చర్యలు లేవు. ఆపరేషన్లు చేసిన కుక్కల్లో ఇన్‌ఫెక్షన్లు వచ్చి పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పట్టణంలో కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించారు. మళ్లీ ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.



బాధితుడు శ్రీనివాసరావును పరామర్శిస్తున్న తాతయ్య



గాయపడినన తిరుపతిరావు, కస్తూరి

శ్రుతిమించుతున్న ఒత్తిళ్లు

- అవనిగడ్డ డీఎస్పీ ఫైర్
- బియ్యం, ఇసుక, బుసక, మట్టి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

అవనిగడ్డ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో ఇసుక, బుసక, రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే క్రమం లో ఎదురవుతున్న ఒత్తిళ్లు, బెదిరింపు ఫోన్ కాల్స్‌పై అవనిగడ్డ డీఎస్పీ తాళ్లూరి శ్రీవిద్య తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆదివారం చల్లపల్లిలో 1,600 కిలోల రేషన్ బియ్యం పట్టుకున్నామని, రెండు రోజుల ముందు కూడా ఇలాగే అడ్డుకున్నామన్నారు. ఇసుక, బుసక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆదివారం రేషన్ బియ్యాన్ని పట్టుకున్నప్పుడు తనకు నేరుగా కొందరు ఫోన్లు చేసి బెదిరింపు ధోరణిలో మాట్లాడటంపై అసహనం వ్యక్తం చేస్తూ ఇలాంటి వారిపైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు మంచి చేస్తుంటే సహకరించక పోగా, ఇలా ఎదురు రావటం సరికాదని హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే అక్రమార్కుల వివరాలను సేకరించామని,



ఇకపై ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే ప్రజలు సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అక్రమ రవాణాకు వత్తాసు ఎవరు?

రాష్ట్ర ప్రభుత్వం పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరిస్తున్న తరుణంలో పోలీసుల దాడుల సమయంలో వారికి ఫోన్లు చేసి అవరోధం కలిగిస్తున్నారన్న విషయం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో డీఎస్పీ తనను కొందరు ఫోన్ చేసి బెదిరిస్తున్నారని, మీడియా సాక్షిగా చెప్పటంతో వారెవరు, డీఎస్పీ స్థాయి వ్యక్తిని బెదిరించే సాహసం ఎవరికి ఉందనే విషయమై చర్చ జరుగుతుంది.

హెల్త్ వర్సిటీ ఎదుట వైసీపీ విద్యార్థి విభాగం నిరసన

విజయవాడ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఎదుట వైసీపీ విద్యార్థి విభాగం నేతలు మంగళవారం ఆందోళన నిర్వహించారు. వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ రామవరప్పాడు రింగ్ నుంచి ఎన్టీఆర్ వర్సిటీ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ కాసేపు నిరసన తెలిపారు. లోపలకు వెళ్లడానికి యత్నించగా పోలీసులు గేట్లు వేసి అడ్డుకున్నారు. అధికారులను పోలీసులు గేట్ల వద్దకు పిలిపించడంతో అక్కడే వినతిపత్రం ఇచ్చి వెనుదిరిగారు. సంఘ నేతలు ఆకారపు రవిచంద్ర, జొన్నలగడ్డ కోమలసాయి, కొరివి చైతన్య, చందా రవికిరణ్, కొండారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీలోనే కార్యకర్తలకు గుర్తింపు : కనపర్తి

అవనిగడ్డ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ కోసం కష్టించి పని చేసిన వారికి పార్టీలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, సీనియర్ నేత బొబ్బా గోవర్ధన్ పేర్కొన్నారు. దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన కొల్లూరి వెంకటేశ్వరరావును నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో సోమవారం ఘనంగా సత్కరించారు.

అలాగే వైస్ ఛైర్మన్‌గా నియమితులైన జనసేన నేత రాజనాల వీరబాబును నియోజకవర్గ జనసేన పార్టీ నేతలు ఘనంగా సత్కరించారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసినందుకు ఈ పదవి లభించిందని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అన్నారు. రాజనాల వీరబాబును ఘనంగా సత్కరించారు. నేతలు లంకే యుగంధర్, మత్తి సుబ్రహ్మణ్యం, చెన్నగిరి సత్యనారాయణ, బచ్చు శ్రీహరి, భోగిరెడ్డి నాగేశ్వరరావు, అన్నపరెడ్డి ఏసుబాబు, అల్లమల్ల చంద్రబాబు పాల్గొన్నారు.

చిల్లర రాజకీయాలు చేస్తే తరిమికొడతారు

- మాజీ మంత్రి దేవినేని ఉమా

గొల్లపూడి, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల తన పాలనలో ఏం చేశారో జగన్ ప్రజలకు చెబితే బాగుటుందని, జగన్ ఐదేళ్లలో చేయని అభివృద్ధి కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు ఏడాదిలోనే చేసి చూపించారని, చిల్లర రాజకీయాలు చేస్తే ప్రజలు తరిమికొడతారని వైఎస్ఆర్ సీపీ అధినేత జగన్‌ను ఉద్దేశించి మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గొల్లపూడిలో సోమవారం ఆయన మాట్లాడుతూ బెయిల్‌పై ఉన్న ముద్దాయి చట్టాలను కాపాడే వ్యవస్థలను బెదిరించేలా బరితెగింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. జగన్ తండ్రి వైఎస్ హయాంలో పెట్టిన కేసులకు తాను ఈ రోజుకూ వాయిదాలకు తిరుగుతున్నట్టు తెలిపారు. పోలీసు, న్యాయవ్యవస్థలు జగన్ రెడ్డిపై ఉన్న కేసులను త్వరగా విచారించాలన్నారు. అసెంబ్లీకి రాలేని జగన్ రెడ్డి ప్రతిపక్ష నేతగానూ పనికిరాడన్నారు. ప్రజాస్వామ్యాన్ని, కోర్టులను జగన్ గౌరవించడని విమర్శించారు. ఒక్క చాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రాన్ని తగలబెట్టి మళ్లీ సింగయ్య శవంపై పేలాలను ఏరుకోవాలని చూస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అస్థిరత్వంలోకి నెట్టే కుట్రలు చేస్తే ప్రజలు తరిమికొడతారని హెచ్చరించారు.

5వేల ఎకరాల్లో విమానాశ్రయం అవసరమా?

- కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

గాంధీనగర్, జూలై 7: ఇప్పటికే విజయవాడలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉండగా కేవలం 30 కిలోమీటర్ల దూరంలో అమరావతిలో 5వేల ఎకరాల్లో మరో విమానాశ్రయం అవసరమా? అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ ప్రశ్నించారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ గతంలో రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు



ఇప్పటికీ నష్టపరిహారం చెల్లించలేదని విమర్శించారు. రైతులకు నష్టం చేకూర్చి ఏదో చేయాలనుకోవడం సరైంది కాదని హితవు పలికారు. ప్రపంచంలో ఎక్కడా రాష్ట్ర సచివాలయం 50 అంతస్తుల్లో లేదన్నారు. రాష్ట్రంలో పేదలకు విద్యను దూరం చేసే కుట్రలో భాగంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలను కుదిస్తుందని ఆరోపించారు. గతంలో మాదిరిగా విద్యార్థుల చదువుల కోసం నేరుగా విద్యసంస్థలకే నగదు జమ చేయాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రతికా స్వేచ్ఛ హరించబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రష్యా నుంచి క్రూడాయిల్ 60 శాతం సబ్సిడీతో దేశానికి దిగుమతి అవుతున్నా ఎందుకు పెట్రోల్ ధరలు కేంద్రం తగ్గించడం లేదని ప్రశ్నించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	110, 118, 129
చికెన్ విత్ స్కిన్	210
చికెన్ స్కిన్‌లెస్	220
నెక్ కోడిగుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ. 570	

ఎరువుల దుకాణాల తనిఖీ

గుడివాడ రూరల్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఎరువుల డీలర్లు రైతులకు యూరియా, నత్రజని సక్రమంగా అందజేయాలని ఏడీఏ ఎస్.కవిత అన్నారు. సోమవారం గుడివాడలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల దుకాణ యజమానులు కృత్రిమ కొరత సృష్టించవద్దని హెచ్చరించారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్నా మండల వ్యవసాయ శాఖాధికారులకు తెలియజేయాలని కోరారు. ఎరువుల దుకాణాల యజమానులు ప్రతి రోజూ వివరాలు అందించి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఏవో బోలెం అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


ఎరువుల దుకాణాల్లోని రికార్డులను పరిశీలిస్తున్న కవిత


అర్జీలను పరిశీలిస్తున్న కమిషనర్ మనోహర్

సమస్యల పరిష్కారానికే 'మీ కోసం'

గుడివాడ, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : మీకోసంలో వస్తున్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసంలో 8అర్జీలు వచ్చినట్లు తెలిపారు. మున్సిపల్ ఇంజనీర్ ఎ.ఎస్.ఎన్ ప్రసాద్, అకౌంట్స్ అధికారి జి.టి నాయుడు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఏసుబాబు, మేనేజర్ నిర్మలకుమారి, సీఎంఎం బసవేశ్వరరావు పాల్గొన్నారు.

గుడివాడ రూరల్ : ప్రజా సమస్యల పరిష్కారానికి మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ కిరణ్ తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ దరఖాస్తును ఆయా శాఖల వారీగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఏ శాఖకు సంబంధించినది వారి సమస్య క్షుణ్ణంగా దరఖాస్తులో రాసి అందజేసి పరిష్కారానికి వెంటనే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

దారులు దారుణం.. ప్రయాణం నరకం

● గోతులతో అధ్వానంగా రోడ్లు
● కొద్దిపాటి వర్షానికే గోతుల్లో నీళ్లు
● పట్టించుకోని అధికారులు

(ఆంధ్రజ్యోతి - నందివాడ) : గుడివాడ నుంచి పోలుకొండ వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు పూర్తిగా ధ్వంసమై గోతులతో నిండిపోయింది. పోలుకొండ నుంచి లక్ష్మీనరసింహాపురం రోడ్డు, తమిరిశ నుంచి నందివాడ వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు, కుదరవల్లి చెట్లు వద్ద నుంచి లక్ష్మీనరసింహాపురం వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్లు భారీ గోతులతో దర్శనమిస్తున్నాయి. దీంతో ఈ రోడ్లపై వాహనాదారులు ప్రయాణించాలంటే సర్కస్ ఫీట్లు చేయక తప్పడం లేదు. ధ్వంసమైన రహదారులకు మరమ్మతులు చేపట్టాలని మండల సమావేశాల్లో

రోడ్డంతా గోతులతో నిండిపోయింది



పోలుకొండ చినవంతెన వద్ద నుంచి లక్ష్మీనరసింహాపురం వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. అప్పుడప్పుడు చేపల చెరువుల యజమానులు తమ సొంత ఖర్చులతో గోతులు పూడ్చేవారు. వాళ్లు గత మూడు సంవత్సరాలుగా ఈ రోడ్డును పట్టించుకోకపోవటంతో రోడ్డు గోతులమయంగా ఉంది.

విజయ కుమారి, పోలుకొండ


బురదమయంగా మారిన పోలుకొండ నుంచి లక్ష్మీనరసింహాపురం వెళ్లే రోడ్డు


నందివాడ వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డుపై గోతుల్లో నిలిచిన వర్షపు నీరు

ఆర్అండ్‌బీ అధికారులను, సర్పంచ్‌లను అడిగినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి. రహదారులకు మరమ్మతులు చేపట్టాలని అధికారులను అడిగన ప్రతిసారీ ఎస్టిమేషన్లు వేసి పై అధికారులకు పంపించామంటూ సమాధానం తప్ప కనీసం గోతులకు మరమ్మతులు చేసిన దాఖల్లాలేవని గ్రామస్థులు వాపోతున్నారు. వాహనాల తాకిడికీ రోడ్డు అడుగున ఉన్న రబ్బీష్ సైతం బయట పడి కొద్దిపాటి వర్షానికే ఆ గుంతల్లో నీళ్ల నిలిచి కనీసం నడవలేని పరిస్థితి నెలకొంది. వాహనదారులైతే ఆ గుంతల్లో పడి కాళ్లు, చేతులు విరగగొట్టుకుని ఆస్పత్రి పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు ఈ రోడ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపి కనీసం గోతులనైనా పూడ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నిధులు మంజూరు కాలేదు

రహదారులకు మరమ్మతుల నిమిత్తం ఎస్టిమేషన్ వేసి పై అధికారులకు పంపించాం. నిధులు మంజూరు అవగానే రహదారి మరమ్మతు పనులు చేపడతాం.

హరి, ఆర్అండ్‌బీ ఏఈ

జడ్పీ హైస్కూల్‌గా బొడ్డపాడు ఎంపీయూపీ పాఠశాల

తోట్లవల్లూరు, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : బొడ్డపాడు ఎంపీయూపీ పాఠశాల జడ్పీ హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ అయిందని, విద్యాశాఖ నుంచి ఆదేశాలు వచ్చాయని గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బొడ్డపాడు, చినపులిపాక గ్రామాల విద్యార్థులు 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు హైస్కూల్ చదువు కోసం వల్లూరుపాలెం వెళ్లేవారని, ప్రయాణానికి సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడుతుండేవారు. దీంతో బొడ్డపాడు ప్రాథమికోన్నత పాఠశాలను జడ్పీ హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయాలని ఎంతో కాలంగా ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ వచ్చామని సర్పంచ్ తెలిపారు. తమ విజ్ఞప్తి కూటమి ప్రభుత్వంలో నెరవేరిందన్నారు. తమ పిల్లలు సొంత గ్రామంలోనే 10వ తరగతి వరకు చదువుకునే అవకాశం లభించటంపై బొడ్డపాడు, చినపులిపాక గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. హై స్కూల్ ఇచ్చినందుకు విద్యాశాఖామంత్రి నారా లోకేశ్‌కి, ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజాకు, విద్యాశాఖాధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సర్పంచ్ తెలిపారు.

తాగునీటి సరఫరాకు అంతరాయం నేడు

గుడివాడ : స్థానిక 20వ వార్డు పెద్దకాలువ వద్ద నేషనల్ హైవే వారు పనుల నిమిత్తం ఆర్టీసీ కాలనీ ట్యాంకు వెళ్లే పంపింగ్ మెయిన్ లైనుకు లీకు ఏర్పడింది. లీకును అరికట్టేందుకు మరమ్మతులు చేయిస్తున్నాము. ఆర్టీసీ కాలనీ,చెంచు కాలనీ, చౌదరిపేట, మ్యాంకు కాలనీలకు 8వ తేదీన మంగళవారం మంచినీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా


పామర్రులో..

పామర్రు, జూలై 7 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. మండల పరిధిలోని రాపర్ల, జమిదగ్గుమిల్లి, పోలవరం, ఉండ్రపూడి గ్రామాల్లో సోమవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ సంక్షేమ పథకాలు కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త తాడిశెట్టి నరేష్‌తో కలసి ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ రైతులకు త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాలను లాంఛనంగా త్వరలోనే ప్రారంభం కానున్నట్టు చెప్పారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అమలుచేసి ప్రజా ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని నిరూపించుకున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండూ ఒకే సారి అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని వివరించారు. కూటమి నేతలు గొట్టిపాటి లక్ష్మిదాస్, మండపాక శంకర్‌బాబు, ఎంపీటీసీ కూనపరెడ్డి సుబ్బారావు, మట్టా వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలకు చేసిన కార్యక్రమాలను వివరిస్తూ, రానున్న కాలంలో చేయనున్న కార్యక్రమాలను వివరించే కార్యక్రమం సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం గుడ్లవల్లేరులో సోమవారం చురుకుగా నిర్వహించారు. డోకిపర్రు, విన్నకోట, చింతలగుంట, చిత్రం, గుడ్లవల్లేరు, వెణుతురుమిల్లి, మామిడికోళ్ల, గుడ్లవల్లేరు గ్రామాల్లో ఇంటిటికీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు వెళ్లి ప్రజలతో మాట్లాడారు. కార్యక్రమాల్లో గుడ్లవల్లేరు మార్కెట్‌కమిటీ చైర్మన్ పొట్లూరి రవికుమార్, డీసీ చైర్మన్ పాలేటి ఆంజనేయులు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు తెల్లాకుల నాగలక్ష్మి, డీసీ వైస్‌చైర్మన్ వీరమాచనేని నాగజయరాం, జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్‌పర్సన్ సాయిన పుష్పావతి, వీరమాచనేని శివప్రసాద్, వల్లభనేని రంగబాబు, కొప్పినేని పిచ్చేశ్వరరావు, జాని, మల్లా రామారావు, యెనిగళ్ల నాగేశ్వరరావు, నాని, సాయి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


డోకిపర్రు గ్రామంలో ..

కార్మిక సంక్షేమబోర్డును కొనసాగించాలి

● ఆర్‌వీ నరసింహరావు

గుడివాడ, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : కార్మిక సంక్షేమ బోర్డును కొనసాగించాలని, పెండింగ్‌లోని క్లయిమ్ కార్డులను ఇవ్వాలని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన బోర్డు కొనసాగింపు హామీని నిలబెట్టుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వి. నరసింహారావు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం మూడో మహాసభను ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం సెంటర్ నుంచి పట్టణ వీధుల గుండా ప్రతినిధుల మహాసభ హాలు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రాజనాల సురేష్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన జేమ్స్, విల్సన్, మౌలాలిల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో నరసింహారావు మాట్లాడుతూ సంక్షేమబోర్డు కొనసాగింపు హామీని అమలు చేయాలని కోరుతూ ఇన్‌చార్జ్ మంత్రి సుభాష్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలను అందించామన్నారు.


ర్యాలీలో పాల్గొన్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

బోర్డును పునరుద్ధరించకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని, ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం వద్ద ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ సభలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కళ్లం వెంకటేశ్వరరావు, మాదాల వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరసింహారావు, అప్పారావు, భవన నిర్మాణ కార్మిక సంఘ సభ్యులు, ఆఫీస్ బేరర్లు, పలు కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజమే ధ్యేయం

● బి.శివప్రసాద్

పామర్రు, జూలై 7 (ఆంధ్రజ్యోతి): పేదరికం లేని సమాజ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం సదాశయంతో చేపట్టిన పీ 4 విజయవంతం కోసం గ్రామాల్లో మార్గదర్శకులు నిలిచే వారిని ప్రోత్సహించే బాధ్యతలను మండలస్థాయి అధికారులు తీసుకోవాలని జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్, పామర్రు నియోజకవర్గ ప్రత్యేకాధికారి బి.శివప్రసాద్‌యాదవ్ అన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయ సమావేశపు హాల్లో సోమవారం డివిజన్, మండల, గ్రామస్థాయి అధికారులతో పీ4 కార్యక్రమ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలతోపాటు ప్రజలను భాగస్వాములను చేసి ప్రతి పేద ఇంటికి అభివృద్ధి ప్రతి జీవితానికి ప్రగతి


సమావేశంలో మాట్లాడుతున్న శివప్రసాద్ యాదవ్

మౌలిక ఆశయంతో పేదల జీవితాలలో నవ వికాసం తెచ్చేందుకు ప్రభుత్వం వినూత్నంగా పీ4ను అమలు చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ఎంపీడీవోలు, పంచాయతీ విస్తరణ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

● పశు సంవర్ధక శాఖ జేడీ నరసింహులు

గుడివాడ రూరల్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పశుసంవర్ధక శాఖ జేడి, రూరల్ మండల ప్రత్యేకాధికారి నరసింహులు అన్నారు. సోమవారం పీ4 సర్వేపై మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల వారీగా దాతలు ముందుకు వచ్చి పేద కుటుంబాలను, మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు. మండలంలో మేజర్ పంచాయతీలలో ప్రజలకు సహాయ, సహకారాలు అందించటానికి స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. గ్రామాల ప్రత్యేక అధికారులు


సమావేశంలో మాట్లాడుతున్న పశుసంవర్ధక శాఖ జేడీ నరసింహులు

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దాతలు ఎవరైనా ఉంటే వారి వివరాలు ఇస్తే వారి ద్వారా మండల అభివృద్ధికి కృషి చేద్దామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విష్ణుప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం

పమిడిముక్కల, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : పమిడిముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను స్కూల్ సిబ్బంది సోమవారం ఘనంగా సత్కరించి, వీడ్కోలు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు వి.కేశవనారాయణ, ఉపాధ్యాయులు ఎస్.అరుణ, వి.కోటేశ్వరరావు బదిలీ కాగా ఉపాధ్యాయులు వై.దుర్గాభవాని ఆధ్వర్యంలో ఎం. శ్రీనుకుమార్, జి.రామకృష్ణ, రామాంజనేయులు, పీడీ ఇ.వెంకటనారాయణ తదితరులు బదిలీపై వెళుతున్న వారిని సత్కరించారు.




ఆవును కాపాడుతున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది

సెప్టిక్ ట్యాంకులో పడిన ఆవు సురక్షితం

గుడివాడ, జూలై 7(ఆంధ్రజ్యోతి) : బేతవోలులోని వడ్డే వారివీధిలోని బి.పద్మావతి ఇంటి ఆవరణలో నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంకులో సోమవారం ఆవు ప్రమాదావశాత్తు పడింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా శ్రమించి ఆవును రక్షించారు. అగ్నిమాపకశాఖ సిబ్బందిని పలువురు అభినందించారు.

ఆర్థిక సాయం

గుడ్లవల్లేరు : రెడ్డిపాలేనికి చెందిన ఇరువురు యువకులు హైదరాబాద్‌లో స్థిరపడి వీ క్యూబ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా అంగలూరు బాలికోన్నత పాఠశాల, జూనియర్ ఇంటర్ కళాశలలకు గతేడాది కాలంగా తాగునీటికి అయ్యే ఖర్చును వీరు బరిస్తున్నారు. కాగా ఈ ఏడాదికి సంబంధించి రూ. 25000లు పాఠశాల, కళాశాల హెడ్‌మాస్టర్, గుడ్లవల్లేరు మండల విద్యాశాఖ -1 అధికారి జగన్మోహనరావుకు ఫౌండేషన్ అధినేతలు పామర్తి వీరరాఘవులు, మోదుగుమూడి అంకాలరావులు అందజేశారు.

స్మార్ట్‌మీటర్లను తొలగించాలి

గుడివాడ : ఆటోనగర్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ స్మార్ట్‌మీటర్లను వెంటనే తొలగించాలని, ఈ మీటర్లతో బిల్లులు పెరిగి చిన్న పరిశ్రమల యజమానులు ఇబ్బంది పడుతున్నారని ఆటోనగర్‌లో ది గుడివాడ ఇండస్ట్రీయల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు తమ్మిశెట్టి లక్ష్మణరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆటోనగర్‌లో ది గుడివాడ ఇండస్ట్రీయల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అదానీ స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుపై ఆటోనగర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ హమీద్, అబ్దుల్ ఖుద్దూస్, నాయకులు ఆంజనేయులు, నాగరాజు, రాజు, మొహిద్దీన్, వీర్రాజు, ఖాజా, నాగేశ్వరరావుపాల్గొన్నారు.

బాలా త్రిపుర సుందరీదేవి అమ్మవారికి ఆషాఢ సారె


కూచిపూడిలో ..

కూచిపూడి, జూలై 7 (ఆంధ్రజ్యోతి): కూచిపూడి బాలా త్రిపుర సుందరిదేవి అమ్మవారికి వాసవీ వనిత క్లబ్ మహిళలు ఆషాఢ సారె అందజేశారు. కూచిపూడి, పెదపూడి గ్రామాలకు చెందిన మహిళలు ఊరేగింపుగా విచ్చేసి ఆలయ అర్చకులు సతీష్ కుమార్ శర్మకు నూతన వస్త్రాలు, పసుపు, కుంకుమ, పండ్లు, గాజులు, పూజా సామగ్రిని అందజేశారు. గంగానమ్మకు వినాయకుని ఆలయంలోనూ సారె అందజేశారు.

పమిడిముక్కల : కపిలేశ్వరపురం పాపవినాశేంద్ర స్వామి ఆలయంలో బాల త్రిపురసుందరీదేవికి గీతా మందిరం జై శ్రీకృష్ణ మహిళా భక్త మండలి ఆధ్వర్యంలో అమ్మవారికి సోమవారం ఆషాఢ మాస సారె అందజేశారు. గీతా మందిరంలో రుక్మిణి, గోదాదేవి అమ్మవార్లకు సారె వైభవంగా సమర్పించి చల్లగా దీవించమని వేడుకున్నారు. అనంతరం భక్తులకు అన్న సమారాధన చేశారు. లయన్స్‌క్లబ్ సెక్రటరీ తుమ్మల వెంకట గంగాధరరావు పర్యవేక్షణలో కోశాధికారి చిగురుపాటి శ్రీకృష్ణ బ్రహ్మానందరావు, ఆలయ కమిటీ సభ్యులు మూల్పూరి శ్రీనివాస్, నిమ్మగడ్డ పద్మజ రాణి తదితరులు పాల్గొన్నారు.


పమిడిముక్కలలో..


సీసీ కెమెరాలు పరిశీలిస్తున్న ఎస్సై చంటిబాబు

టిడ్కో కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు

గుడివాడ రూరల్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): గుడివాడ మండలంలోని టిడ్కో కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు రూరల్ ఎస్సై చంటిబాబు అన్నారు. సీసీ కెమెరాల వల్ల నేరాలు అరికట్టడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. దాతల సహాయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టుట తెలిపారు. టిడ్కో కాలనీ వాసులు వీటిని పరిరక్షించుకోవాలని, భవిష్యత్‌లో ఎలాంటి సంఘటనలు జరిగినా పరిష్కార మార్గాలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం


చినముత్తేవిలో మంద కృష్ణమాదిగ పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న నేతలు

కూచిపూడి, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడుకలు చినముత్తేవి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. గ్రామసర్పంచ్ కొమ్ము సౌదామణి, కూచిపూడి ఎస్సై కె.ఎన్.విశ్వనాథ్, ఎమ్మార్పీఎస్ నేతలు బుల్లా కిశోర్, చాట్ల రమేష్, సిద్దెల జయరాజు, మునిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల : వీరంకిలాకు బంగళావద్ద సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణమాదిగ 61వ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. ఎంఈఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొకినాల కృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పసుమర్తి దినేశ్ బాబు , కొల్లూరి బాబ్జి , చంద్రపాల్, ముత్తయ్య, శ్రీను, నాగార్జున, కరుణాకర్ తదితరులు పాల్గొని కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. పెనుమత్సలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పసుమర్తి దినేశ్‌బాబు, సర్పంచ్ దండమూడి అచ్చమాంబ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

విద్యుత్‌కు అంతరాయం నేడు

గుడివాడ, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 8వ తేదీన 33 కేవీ మండవల్లి ఫీడర్ మరమ్మతుల నిమిత్తం ఫీడర్ పరిధిలోని పెదవిరివాడ సబ్ స్టేషన్‌కు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏపీసీపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని పెదవిరివాడ, దండిగానపూడి, కుదరవల్లి, ఇలపర్రు, లక్ష్మీనరసింహపురం, రామాపురం, వెన్ననపూడి, తుమ్మలపల్లి, అరిపిరాల గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం.
(స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235549

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, బిల్లు వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464
తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతి ని సంప్రదించండి.
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609
మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	110, 118, 129
చికెన్ విత్ స్కిన్	210
చికెన్ స్కిన్‌లెస్	220

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 570

అన్నదాత సుఖీభవకు అర్హులుంటే విజ్ఞాపనలు అందజేయండి

ఘంటసాల, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకానికి సంబంధించి మండలంలో 2157 మందిని అనర్హులుగా గుర్తించామని, అర్హులుంటే సంబంధిత పత్రాలతో రైతు సేవా కేంద్రం, గ్రామ వ్యవసాయ సహాయకులకు విజ్ఞాపనలు అందజేయాలని ఏవో పద్మజా రాణి తెలిపారు. మండలంలో 9643 మంది రైతులను అర్హులుగా నమోదు చేసినట్లు చెప్పారు. 77 మంది రైతులు 10వ తేదీలోగా ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. అర్హుల వివరాలను ఆయా సేవా కేంద్రాల్లో ప్రదర్శించామన్నారు.



వ్యవసాయశాఖ జేడీ కార్యాలయంలో ధర్నా చేస్తున్న వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు

తప్పులు సవరించి బదిలీల కౌన్సెలింగ్ జరపాలని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ల ధర్నా

మచిలీపట్నం, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయశాఖ బదిలీల్లో జరిగిన తప్పులు సరిచేసి, మళ్లీ కౌన్సెలింగ్ నిర్వహించాలని కోరుతూ వ్యవసాయ శాఖ అసిస్టెంట్‌లు సోమవారం రాత్రి కలెక్టరేట్‌లోని వ్యవసాయశాఖ జేడీ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. బదిలీల్లో అవకతవకలు జరిగాయని, వాటిని సరిచేయాలని కోరుతూ వ్యవసాయశాఖ అసిస్టెంట్‌లు సోమవారం కలెక్టరేట్‌కు వచ్చారు. కలెక్టర్ బాలాజీకి కౌన్సెలింగ్‌లో తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఈ అంశాన్ని పరిశీలించాలని జేడీకి కలెక్టర్ సూచించారు. వ్యవసాయశాఖ అసిస్టెంట్‌లు సోమవారం రాత్రి వరకు కలెక్టరేట్‌లోనే ఉండిపోయారు. బదిలీల్లో తమను 100కిలో మీటర్ల దూరంలోని ప్రాంతాలకు బదిలీ చేశారని, ఇది అన్యాయమని జేడీ మనోహరరావుకు వివరించారు. బదిలీల జాబితాను ఇప్పటికే విడుదల చేశామని, అందుకు అనుగుణంగా వ్యవసాయశాఖ అసిస్టెంట్లు కేటాయించిన ప్రాంతాల్లో విధుల్లో చేరాల్సిందేనని జేడీ చెప్పారు. దీంతో వ్యవసాయశాఖ అసిస్టెంట్‌లు ధర్నాకు దిగి విషయాన్ని వ్యవసాయశాఖ డైరెక్టర్ డిల్లీరావు దృష్టికి తీసుకువెళ్లారు.

సమస్యలను తక్షణం పరిష్కరించాలి : ఎస్పీ

మచిలీపట్నం టౌన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): బాధితుల ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే పరిష్కరించాలని ఎస్పీ గంగాధరరావు పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఎస్పీ వినతిపత్రాలు స్వీకరించారు. దొంగ డాక్యుమెంట్లు చూపిస్తూ తమ స్థలాన్ని ఆక్రమించేందుకు చూస్తున్నాడని, అడిగితే భౌతికదాడికి పాల్పడుతున్నాడని పామర్రుకు చెందిన శ్రీను ఫిర్యాదు చేశారు. తనకు వివాహమై ఆరేళ్లయిందని, అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని చల్లపల్లికి చెందిన లక్ష్మి ఫిర్యాదు చేసింది. తన భర్త గుంటూరులో ఉంటున్నాడని, పట్టించుకోవడం లేదని, ఇద్దరు పిల్లలున్నారని జొన్నలవారిమోడికి చెందిన లీలావతి ఫిర్యాదు చేశారు.



కనీస వేతనం కోరుతూ వీవోఏల ధర్నా

మచిలీపట్నం టౌన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : కనీస వేతనం రూ.15 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలంటూ కలెక్టరేట్ వద్ద సోమవారం వెలుగు పథకం వీవోఏలు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వమే మొబైల్ ఫోన్లు అందజేయాలని డిమాండ్ చేశారు. గత 28 ఏళ్లుగా పనిచేస్తున్నామని, ఉద్యోగ భద్రత కల్పించాలని సంఘ కార్యదర్శి టి. సాయికుమారి, కోశాధికారి సరళ తదితరులు కోరారు. అనంతరం డీఆర్వోను కలసి వినతిపత్రం సమర్పించారు.

వితరణశీలి నాదెళ్ల తులసీరత్నం కన్నుమూత



నాదెళ్ల తులసీరత్నం (ఫైల్)

చల్లపల్లి, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : వితరణశీలి, ఆధ్యాత్మికవేత్త నాదెళ్ల తులసీరత్నం (102) సోమవారం పురిటిగడ్డలోని స్వగృహంలో కన్నుమూశారు. రవాణాశాఖ విశ్రాంత జిల్లా అధికారి నాదెళ్ల శివరామకృష్ణకు తులసీరత్నం మాతృమూర్తి. పురిటిగడ్డలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మాణానికి 80 సెంట్ల స్థలాన్ని దానం చేసిన ఆదర్శనీయురాలు తులసీరత్నం. భవన నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవం జరిగే వరకూ ఏళ్ల తరబడి గ్రామంలో పీహెచ్‌సీని నడిపేందుకు సొంత ఇంటిని ఉచితంగా ఇచ్చారు. తులసీరత్నం పురిటిగడ్డ శ్రీకృష్ణసాయి ధ్యానమందిరం వ్యవస్థాపక అధ్యక్షురాలిగా ఉన్నారు. ఆమెకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మంగళవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తులసీరత్నం మృతిపట్ల ప్రముఖులు, ప్రజలు తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

ఆలయం అభివృద్ధికి ఎన్నారై రూ.లక్ష విరాళం



ఘంటసాల, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : బాలపార్వతీ సమేత జలదీశ్వరస్వామిని విజయవాడకు చెందిన ఎన్ఆర్ఐ సంగుబట్ల వెంకట బాల శశిధర్ - మాధురి దంపతులు సోమవారం దర్శించుకున్నారు. అర్చకులు దాలిపర్తి చలపతిరావు విశేష పూజలు నిర్వహించారు. ఎనిమిదేళ్ల క్రితం అనుకున్న మొక్కులను నేడు తీర్చుకున్నారు. దేవాలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళాన్ని జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడుగొర్రెపాటి వెంకట రామకృష్ణకు అందజేశారు. వెంకట బాలశశిధర్ దంపతులను సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

నారుమడిలో జింకు, ఇనుపధాతులోపం నివారణకు ఏవో సూచనలు



చల్లపల్లి, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం సోమవారం మండల పరిధిలోని మాజేరు, లక్ష్మీపురం, పుచ్చగడ్డ గ్రామాల్లోని వరి నారుమడులు, చెరకు పంటను పరిశీలించారు. ప్రస్తుతం వరి నారు మడులలో ఇనుము, జింకు ధాతులోపం అధికం ఉన్నట్లు గుర్తించామని ప్రోగ్రా కో-ఆర్డినేటర్ సుధారాణి తెలిపారు. జింకు ధాతు లోప నివారణకు రెండు గ్రాముల జింకు సల్ఫేట్‌ను పిచికారి చేసుకోవాలన్నారు. ఇనుము ధాతులోప నివారణకు లీటరు నీటికి 20 గ్రాముల అన్నబేధి, రెండు గ్రాముల నిమ్మ ఉప్పు పిచికారీ చేసుకోవాలని తెలిపారు. చెరుకు పంటలో తెల్లదోమ ఉధృతి అధికంగా ఉందని, నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 50 మి.లీ లేదా అసిటామిప్రిడ్ 40 గ్రాములు ఎకరానికి పిచికారి చేసుకోవాలన్నారు. శాస్త్రవేత్తలు రేవతి, వెంకటలక్ష్మి, విఏఏ యువ శ్రీ, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ ఆకస్మిక దాడులు

మచిలీపట్నం టౌన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ చౌర్యం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని విద్యుత్ శాఖ విజిలెన్స్ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు సిహెచ్ వాసు అన్నారు. ఎక్జిక్యూటివ్ ఇంజనీరు జి గోవిందరావు ఆధ్వర్యంలో 34 బందాలు ఆకస్మిక దాడులు జరిపారు. 2559 గృహ సర్వీసులు, 455 వాణిజ్య సముదాయాలు తనిఖీ చేశారు. 230 సర్వీసులకు అదనపు లోడు ఉన్నట్లు గుర్తించారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వారికి రూ 7,88,600ల జరిమానా విధించారు. విద్యుత్ చౌర్యం జరిగితే 9440812091, 9440812362, 9440812363లకు ఫోన్ చేయవచ్చన్నారు. డీఈఈలు ఎం శ్రీనివాసులు, ఎ.రమణ, ఏఈఈలు, లైన్ మెన్‌లు పాల్గొన్నారు.





సుపరిపాలనలో ముందడుగు కార్యక్రమంలో పెదపట్నం, సార్లగొంది గ్రామాల్లో సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి రవీంద్ర



పెడనలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

పేదరికం లేని సమాజమే లక్ష్యం

మచిలీపట్నం టౌన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం 45వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శిడింబి అగ్రహారం పార్కు లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు ఇప్పించాలని కోరారు. ధాత్రి సెలబ్రేషన్స్ ఆధ్వర్యంలో డివిజన్‌లో పలు ప్రాంతాల్లో 150 మొక్కలు నాటారు. డివిజన్ ఇన్‌ఛార్జి పి.వి. ఫణికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మోటమర్రి బాబాప్రసాద్, గొర్రెపాటి గోపీచంద్, లోగిశెట్టి వెంకటస్వామి,బచ్చుల అనిల్‌కుమార్, కుంచే నాని, కోస్తా మురళీకృష్ణ పాల్గొన్నారు. అనంతరం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు జి. కిషోర్‌కుమార్, అయ్యప్ప స్వామి మొక్కలు పెంచే బాధ్యతను స్వీకరించారు.

బంగారు కుటుంబాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

బంగారు కుటుంబాల మార్గదర్శనంపై సచివాలయాల అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. 45వ డివిజన్ సచివాలయాన్ని మంత్రి కొల్లు రవీంద్ర సందర్శించారు. మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, సచివాలయ అడ్మిన్ అల్లాభక్షు, ఇతర అధికారులతో చర్చించారు. పేద కుటుంబాలు, ఎన్ఆర్ఐల జాబితాలను తయారు చేసి, పేద కుటుంబాలను దత్తత తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

పెదపట్నంలో పర్యటన

పెదపట్నంలో మంత్రి రవీంద్ర సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామసభలో సమస్యలపై చర్చించారు. గ్రామసీమల్లో వ్యవసాయ రంగం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించామన్నారు. తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, కాటం మధుసూదనరావు, కుంచే నాని, మీనం నాగేశ్వరరావు, కొక్కిలిగడ్డ నాగరమేష్, లంకే శేషగిరిరావు, లంకే హరికృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

సార్లగొందిలో

నాగాయలంక : తాగునీరు, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని సొర్లగొంది గ్రామస్థులు మంత్రి కొల్లు రవీంద్రను కోరారు. సొర్లగొందిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, నేతలు బొబ్బా గోవర్ధన్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, తలశిల స్వర్ణలత, తిరుమలశెట్టి మస్తానరావు, లకనం నాగాంజనేయులు, తుంగల కోటేశ్వరరావు, కన్నా నాగరాజు తదితరులు పాల్గొన్నారు. పెదపాలెంలోని ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని మంత్రికి మహిళలు వినతిపత్రం అందజేశారు.



దింటిమెరకలో..

కోడూరు : రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులను అధిగమించి సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మాజీ జడ్పీటీసీ సభ్యుడు బండే శ్రీనివాసరావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా దింటిమెరక గ్రామంలో స్థానిక నాయకులతో కలసి ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి ఇచ్చిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, అప్పికట్ల రవీంద్రబాబు, పూతబోయిన శ్రీనివాసరావు, వేములపల్లి రాజేష్, బొడ్డు వెంకన్న, వెన్నా గజేంద్ర, పొనమాల వెంకటేశ్వరరావు, తాతా పోతురాజు, మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో చేనేత క్లస్టర్ల ఏర్పాటు

పెడన, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : చేనేత కార్మికుల జీవనప్రమాణాలను మెరుగు పరిచేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీలో ఆయన పర్యటించారు. కలంకారీ పరిశ్రమ అభివృద్ధికి త్వరలో క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నామన్నారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య ఆధ్వర్యంలో నాయకులు చందన నారాయణరావు, కమ్మగంటి బాబు, వహబ్‌ఖాన్, బొడ్డు దీక్షానందుడు, పులి రవీంద్రనాథ్, పరసా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాకర్లమూడిలో పర్యటన నేడు

పెడన రూరల్ : కాకర్లమూడి గ్రామంలో మంగళవారం ఉదయం ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పర్యటించనున్నారు. ముందుగా గ్రామ సచివాలయ భవనం ప్రారంభిస్తారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి



అధికారులకు సమ్మె నోటీసులు అందజేసి మాట్లాడుతున్న సీపీఐ నేత మోదుమూడి రామారావు



చల్లపల్లిలో మాట్లాడుతున్న ప్రసాద్‌బాబు, కరీముల్లా



ఘంటసాలలో కార్మిక నేతల ప్రచారం

మచిలీపట్నం టౌన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : కార్మిక సంఘాలు ఈనెల 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ నేత మోదుమూడి రామారావు పిలుపునిచ్చారు. అధికారులందరికీ సమ్మె నోటీసులు ఇచ్చిన అనంతరం ఆయన కలెక్టరేట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మునిసిపల్ కాంట్రాక్టు కార్మికుల రిటైర్మెంట్ వయస్సు పరిమితిని 62 ఏళ్లకు పెంచాలని కోరుతున్నామన్నారు. సీపీఐ నాయకులు జి.చైతన్యకుమార్, మునిసిపల్ కార్మిక సంఘాల నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, పి. రామకృష్ణ, గుర్రం దుర్గారావు, యర్రంశెట్టి శ్రీమన్నారాయణ, మోదుమూడి నాగరాజు, వడుగు రత్నకుమారి, సామ్రాజ్యం, నాంచారమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో కార్మిక సంఘాల ప్రచారం

చల్లపల్లి : కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 9వ తేదీన దేశవ్యాప్తంగా చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.పోలినాయుడు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం వామపక్షాల నేతలు, కార్మికులు చల్లపల్లి ప్రధాన సెంటర్లో ప్రచారం నిర్వహించారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 9వ తేదీన జరుగనున్న సమ్మెను అన్నివర్గాల వారు జయప్రదం చేయాలని కోరారు. ప్రచారజాతా కార్యక్రమాన్ని ప్రసాద్‌బాబు, సీఐటీయూ కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా ప్రారంభించారు. వామపక్ష నేతలు యద్దనపూడి మధు, గుత్తికొండ రామారావు, వాకా రామచంద్రరావు, జన్ను జగన్, పరుచూరి జనార్ధన్‌లతోపాటు సీఐటీయూ, ఆటో, ట్యాక్సీ యూనియన్ నాయకులు, కార్మికుల తున పాల్గొన్నారు.

ఘంటసాల : ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సత్రం సెంటర్‌లో మాట్లాడుతూ సమ్మెలో భాగంగా ఘంటసాల మండలం ఘంటసాలలో జరిగే ప్రదర్శనలో అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, ఆటో, రిక్షా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, భవన నిర్మాణ కార్మికులు, పంచాయతీ కార్మికులు, రైతులు, కౌలు రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసి కార్మిక చట్టాలను అమలు చేయాలని, స్కీమ్ వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, డిమాండ్ చేశారు. సమ్మె నోటీసులను ఎంఈవో, పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. పోలి నాయుడు, వాకా రామచంద్రరావు, కరిముల్లా, మేడంకి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించండి : డీఆర్వో

మచిలీపట్నం, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు ఇచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని డీఆర్వో కె.చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశపుహాలులో సోమవారం ఆయన అర్జీలు స్వీకరించారు. అర్జీలపై ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఎప్పటికపుడు సమీక్ష నిర్వహిస్తున్నారన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందినట్లుగా కలెక్టర్‌కు సమాచారాన్ని పంపాలన్నారు. ట్రైనీ కలెక్టర్ ఫర్హీద్‌జాహిద్, ఏఎస్పీ సత్యనారాయణ, కేఆర్‌సీసీ డెప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డీవో స్వాతి, డెప్యూటీ కలెక్టర్ పోతురాజు పాల్గొన్నారు. ఒలో రక్షిత మంచినీటి పథకానికి చెరువు కోసం స్థలం తీసుకుని రూ. రెండు లక్షలు ఇచ్చిన అధికారులు మిగతా రెండు లక్షలు ఇవ్వలేదని, త్వ రగా ఇప్పించాలని సీతనపల్లికి చెందిన అర్జంపూడి సత్యనారాయణ అర్జీ అందజేశారు. బైరాగిపాలెం గ్రామంలో పంచాయతీ చెరువును ఆక్రమించుకుంటున్నారని వలందపాలెంకు చెందిన మాదివాడ హరిశంకర్ ఫిర్యాదు చేశారు

టీడీపీ నాయకుడు పున్నయ్యకు నేతల నివాళి

నాగాయలంక, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : నాలి గ్రామ టీడీప నేత విశ్వనాథపల్లి పున్నయ్య మృతి పార్టీకి తీరని లోటని టీడీపీ మండల అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు అన్నారు. టీడీపీ నేత పున్నయ్య ఆదివారం గుండెపోటుతో మృతి చెందగా, నాలి గ్రామానికి సోమవారం పలువురు నేతలు వెళ్లి పున్నయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ కొప్పనాతి చిన వెంకటేశ్వరరావు, లకనం నాగాంజనేయులు, కన్నా నాగరాజు, ఉప్పల ప్రసాద్, కె.నాంచార్యతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

తీర గ్రామాలకు తాగునీరు

నాగాయలంక : సంగమేశ్వరం, పాత ఉపకాలి తీర ప్రాంత గ్రామాలలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా సోమవారం నీరు సరఫరా చేశారు. మండలి ఫౌండేషన్ చేపట్టిన నీటి సరఫరాను మండలి వెంకట్రామ్ పర్యవేక్షిస్తున్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

చల్లపల్లి, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి నారాయణరావు నగర్ కాలనీలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం, చల్లపలి ఎస్సై పిఎస్‌వి.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడులు నిర్వహించారు. లుక్కా రాఘవులు ఇంట్లో పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించి తనిఖీ చేశారు. 33 బస్తాల్లో 1660 కేజీల రేషన్ బియ్యం ఉండగా బియ్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

అగ్నిబాధితురాలికి రెడ్‌క్రాస్ సాయం

గూడూరు, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : పోలవరంలో అగ్ని బాధిత మురాల లక్ష్మీకుమారి కుటుంబానికి సోమవారం జిల్లా రెడ్‌క్రాస్ సెక్రటరీ భవిరి శంకరనాథ్, కోశాధికారి కొండపల్లి రామ్ బాలాజీ, జిల్లా కో ఆర్డినేటర్ హరికృష్ణ వంట పాత్రలు, టార్పాలిన్ బకెట్ తదితర వస్తువులు అందజేశారు. అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మలకాపట్నంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ కార్పొరేటర్ దేవరపల్లి అనిత



ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ కృష్ణకుమారి

ఘనంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం

మచిలీపట్నం టౌన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణమాదిగ పుట్టినరోజు వేడుకలను మలకాపట్నంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ కార్పొరేటర్ దేవరపల్లి అనిత ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి, కేకు కట్ చేశారు. గంద్రపు సీనయ్య, బి. మరియకుమారి, కొడాలి అజయ్‌కుమార్, బందారు వెంకటేశ్వరరావు, కె. చంద్రశేఖర్, పి. వెంకటేశ్వరరావు, శీలం శర్మ, బందారు సోమేశ్వరరావు, కొడాలి యోహాన్, గణేష్, అద్దేపల్లి నిరంజనరావు, గురివిందపల్లి విజయబాబు, కుంపటి ప్రసాద్, ఇసుకపల్లి ప్రభుదాస్ పాల్గొన్నారు.

చల్లపల్లి : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ జన్మదినోత్సవాన్ని సోమవారం చల్లపల్లి దళితవాడలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కొక్కిలిగడ్డ నవీన్, కొడాలి ఏలియా ఏర్పాటు చేసిన జెండా స్థూపాన్ని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు పైడిపాముల స్వప్న ప్రారంభించి, ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ నేతలు, కార్యకర్తలు రామానగరం నుంచి చల్లపల్లి ప్రధాన సెంటరు వరకూ భారీ ర్యాలీ చేసి సెంటరులో కేక్ కట్ చేశారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు పైడిపాముల స్వప్న, కొడాలి మురళి, కొడాలి ఏలియా, పైడిపాముల పసి, మోటుపల్లి విజయ్‌కుమార్, కొక్కిలిగడ్డ నవీన్, కైతేపల్లి దాస్, బుల్లా కిషోర్, ప్రముకులు మీర్ రిజ్వాన్, షేక్ నసీంఫెూరి, మోర్ల శివ, వరదా హరిగోపాల్, గొర్రెపాటి పిచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. చల్లపల్లి, మోపిదేవి మండలాల అధ్యక్షులు కొల్లూరి సురేంద్ర, కొక్కిలిగడ్డ రమేష్, కొల్లూరి గోపి, గ్రామపెద్దలు కొడాలి చింతయ్య, కొడాలి జీవరత్నం, కొక్కిలిగడ్డ డేవిడ్, కొడాలి కార్తీక్, తేళ్ల ప్రదీప్, పైడిపాముల రాజేంద్ర, ప్రవీణ్, ప్రసాద్, రాము, పసి పాల్గొన్నారు.

నాగాయలంక : మంద కృష్ణ మాదిగ 60వ జన్మదినోత్సవం నాగాయలంకలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రి వృద్ధాశ్రమంలో పండ్లు, రొట్టెలు, బిస్కెట్లను పంచి పెట్టారు. తానంకి పోతురాజు, కైతేపల్లి నరేష్, కైతేపల్లి ఆనంద్, గాజులేటి మధుబాబు, కైతేపల్లి బుజ్జిబాబు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE



» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235549

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా చెల్లించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ. 220/- ప్రతి అదనపు లైనుకు రూ 45/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609
మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737